www.vishalabharati.com
epaper.vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
31 ఆగస్టు 2026
సంపుటి:4 సంచిక: 235

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## రాయదుర్గం గోల్డ్ మైన్

- 2017లో ఎకరం రూ.42.59 కోట్లు
- ఇప్పుడు ఎకరం రూ.269 కోట్ల వరకు
- బీఆర్ఎస్ తర్వాత కాంగ్రెస్‌దీ అదే బాట
- ప్రభుత్వానికి భారీ ఆదాయ వనరుగా భూములు
- భవిష్యత్ అవసరాలపై మొదలైన చర్చ

02

రాయదుర్గం భూములకు రికార్డు ధరలు

## బీఆర్ఎస్‌ను కబ్జా చేయడానికి దిగజారినవ్



- హరీశ్‌రావుపై పొంగులేటి తీవ్ర విమర్శలు
- క్షుద్రపూజల ఆరోపణలపై రాజకీయ దుమారం
- ధరణి భూదోపిడీని బయటపెడతామన్న మంత్రి
- సోషల్ మీడియా ప్రచారంపై ఘాటు వ్యాఖ్యలు
- ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వ ఫోకస్
- రేవంత్ పాలనను అడ్డుకోలేరన్న పొంగులేటి

02



## క్యూర్ పేరుతో రేవంత్ రెడ్డి కుట్ర

- 22ఎ భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ డిమాండ్
- సెప్టెంబర్ 5న ఇందిరాపార్క్ వద్ద బీజేపీ మహాధర్నా
- డ్రగ్స్ కారణంగా క్రైమ్‌రేట్ పెరిగిందన్న రామచందర్‌రావు
- రియల్ ఎస్టేట్‌పై 30 శాతం కమీషన్ల ఆరోపణలు
- గిరివర్ధన్ రెడ్డికి మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష బాధ్యతలు
- జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యం

02

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అంశం హాట్ టాపిక్‌గా మారింది. ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తవుతున్న వేళ కేబినెట్‌లో మార్పులు చేయాలన్న చర్చ వేగం పుంజుకుంది. ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులను భర్తీ చేయడమా, లేక మొత్తం కేబినెట్‌ను రీషఫ్లింగ్ చేయడమా అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వేర్వేరు సందర్భాల్లో చేసిన వ్యాఖ్యలు ఈ చర్చకు మరింత బలం ఇచ్చాయి. ఇద్దరూ దాదాపు ఒకే లైన్‌లో మాట్లాడటం కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. ముఖ్యంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కేబినెట్‌కు కొత్త రూపు ఇవ్వడం వల్ల ప్రభుత్వ పనితీరుకు కొత్త ఊపు వస్తుందని నేతలు భావిస్తున్నారు. దీంతో అసెంబ్లీ సమావేశాల తర్వాత కీలక నిర్ణయాలు వెలువడే అవకాశాలపై చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం, పార్టీ హైకమాండ్ అభిప్రాయం కీలకంగా మారాయి. ఈ నిర్ణయం పార్టీకి మాత్రమే కాదు, ప్రభుత్వానికి ప్రభావం చూపొచ్చు.



# కేబినెట్ రీసెట్?

## రేవంత్ టీమ్‌లో భారీ మార్పులపై చర్చ

- రెండు ఖాళీ బెర్తులపై ఉత్కంఠ
- పీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు
- గుత్తా సుఖేందర్‌రెడ్డి మద్దతు
- కొండా సురేఖ వివాదం ప్రభావం
- అసెంబ్లీ తర్వాత నిర్ణయంపై క్లారిటీ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఈ అంశానికి మరింత ప్రాధాన్యం తెచ్చాయి. కేబినెట్‌లో ఖాళీగా ఉన్న రెండు బెర్తుల భర్తీతో సరిపెట్టకుండా, మొత్తం మంత్రివర్గాన్ని రీవ్యాంప్ చేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తయినందున మంత్రుల పనితీరు, శాఖల నిర్వహణపై సమీక్షకు ఇదే సరైన సమయమని ఆయన భావిస్తున్నారు. ముఖ్యమంత్రి లేదా ఏఐసీసీ తన అభిప్రాయం అడిగితే ఇదే సూచన ఇస్తానని గౌడ్ స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యల వెనుక ప్రస్తుత రాజకీయ పరిణామాల ప్రభావం కూడా కనిపిస్తోంది. కాంగ్రెస్‌లో కొందరు నేతల మధ్య విభేదాలు బహిరంగంగా బయటపడుతున్న సమయంలో కేబినెట్ మార్పు చర్చ తెరపైకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా మంత్రి కొండా సురేఖ

మిగతా 2లో..



## తెలంగాణ ఓటర్లకు బిగ్ రిలీఫ్

- ఎస్ఐఆర్ పోర్టల్‌లో సాంకేతిక సమస్య పరిష్కారం
- 11 రకాల పత్రాలకు ఆన్‌లైన్‌లో అవకాశం
- పాత మూడు ఆప్షన్ల పరిమితి తొలగింపు
- వృద్ధులు, గ్రామీణ ఓటర్లకు ఊరట
- ఇంటి నుంచే డాక్యుమెంట్ అప్‌లోడ్
- ఓటు హక్కు రక్షణకు మరింత అవకాశం

03



## రూ.500 కోట్ల భూమి.. రూ.87 కోట్లకేనా?

- అజామాబాద్ ఆయిల్‌ఫెడ్ భూమిపై వివాదం
- రూ.500 కోట్ల భూమిపై హరీశ్ రావు ఆరోపణలు
- రూ.87 కోట్లకే ప్రైవేట్ వ్యక్తికి అప్పగించే యత్నం

03

## భారత్ ఉజ్బెకిస్థాన్ ట్రేడ్ డీల్

- భారత్–ఉజ్బెకిస్థాన్ బంధం కొత్త స్థాయికి
- సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంగా అప్‌గ్రేడ్
- 2030 నాటికి 5 బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యం
- భారత్‌కు యురేనియం సరఫరాపై కీలక నిర్ణయం
- ఐటీ, ఫార్మా, రక్షణ, మైనింగ్ రంగాల్లో సహకారం
- భారతీయులకు 30 రోజుల వీసా రహిత ప్రవేశం



**విశాలభారతి, అంతర్జాతీయం:** భారత్, ఉజ్బెకిస్థాన్ సంబంధాల్లో కొత్త అధ్యాయం మొదలైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఉజ్బెక్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయేవ్ చర్చల తర్వాత ద్వైపాక్షిక సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచాలని నిర్ణయించారు. 2030 నాటికి రెండు దేశాల వార్షిక వాణిజ్యాన్ని 5 బిలియన్ డాలర్లకు తీసుకెళ్లే లక్ష్యాన్ని కూడా నిర్దేశించారు. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య వాణిజ్యం 1 బిలియన్ డాలర్లకు పైగా ఉంది. ఈ లక్ష్యం చేరాలంటే మార్కెట్ యాక్సెస్, పెట్టుబడులు, చెల్లింపు వ్యవస్థలు, కనెక్టివిటీ, వాణిజ్య అడ్డంకులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టనున్నారు. ఇరు దేశాల నేతలు సంబంధాలను కేవలం సంప్రదాయ దౌత్యానికి పరిమితం చేయకుండా, ఆర్థిక వృద్ధి, టెక్నాలజీ, భద్రత, ఇంధనం వంటి కీలక రంగాల్లో మరింత బలపరచాలని నిర్ణయించారు. ఇది మధ్య ఆసియాలో భారత్ ప్రభావాన్ని పెంచే కీలక అడుగుగా మారనుంది. ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో సరఫరా గొలుసుల వైవిధ్యీకరణ, ప్రాంతీయ స్థిరత్వం, పెట్టుబడి భద్రత వంటి అంశాలు కూడా ఈ భాగస్వామ్యానికి అదనపు ప్రాధాన్యం ఇస్తున్నాయి. భవిష్యత్ పెట్టుబడులకు ఇది తోడ్పడుతుంది. ఈ భాగస్వామ్యంలో వాణిజ్యం ప్రధాన కేంద్రంగా నిలిచింది. 2030 లక్ష్యాన్ని చేరేందుకు ఇరు దేశాలు కొత్త మార్కెట్లను తెరవడం, నాన్ టారిఫ్ అడ్డంకులను

మిగతా 2లో..



## నీట్ పీజీ పరీక్షలో హైడ్రామా!

- మద్యం మత్తులో పరీక్షకు విద్యార్థి
- మత్తులో ఉన్న అభ్యర్థిని గుర్తించి వెనక్కి పంపిన ఎగ్జామ్ సిబ్బంది
- మారథాన్ ట్రాఫిక్‌లో చిక్కుకున్న నీట్ విద్యార్థి.. గ్రీన్ ఛానెల్‌తో కాపాడిన పోలీసులు

02



## నేపాల్‌ను ముంచేసిన మహావిపత్తు

- మృతుల సంఖ్య 788కు చేరింది.. 2,502 మంది ఇంకా గల్లంతు
- ఐదో రోజూ కొనసాగుతున్న సహాయక చర్యలు
- జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో కార్మికులు చిక్కుకున్నారు
- మట్టి, శిథిలాలు రెస్క్యూకు అడ్డంకి
- తాజా వరదలపై మరోసారి హెచ్చరిక

**విశాలభారతి, అంతర్జాతీయం:** నేపాల్‌ను భారీ ప్రకృతి విపత్తు కుదిపేసింది. హిమాలయ ప్రాంతంలో సంభవించిన భీకర వరదలు, కొండ చరియలు విరిగిపడిన ఘటనలతో దేశవ్యాప్తంగా విషాద వాతావరణం నెలకొంది. తాజా అధికారిక లెక్కల ప్రకారం మృతుల సంఖ్య 788కు చేరింది. మరో 2,502 మంది ఆచూకీ ఇంకా లభించలేదు. గల్లంతైన వారి కోసం ఐదో రోజూ సైన్యం, పోలీసులు, విపత్తు సహాయక బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. నదులు ఉప్పొంగడంతో పలు గ్రామాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇళ్లు, వంతెనలు, రహదారులు కొట్టుకుపోయాయి. వేలాది కుటుంబాలు ఒక్కసారిగా నిరాశ్రయులయ్యాయి. బాధిత ప్రాంతాల్లో కమ్యూనికేషన్ వ్యవస్థ కూడా తీవ్రంగా దెబ్బతింది. కొన్ని చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రవాణా మార్గాలు తెగిపోవడంతో సహాయక బృందాల చేరిక కూడా క్లిష్టంగా మారింది. ఈ విపత్తుకు హిమాలయాల్లో జరిగిన హిమానీనదం కూలిపోవడం ప్రధాన కారణంగా భావిస్తున్నారు. భారీగా మంచు, రాళ్లు, మట్టి ఒక్కసారిగా కిందకు దూసుకొచ్చి వరద ప్రవాహాన్ని మరింత ప్రమాదకరంగా మార్చాయి. నేపాల్‌టిబెట్ సరిహద్దు ప్రాంతాల నుంచి ప్రారంభమైన ఈ ఉద్ధృతి పలు జిల్లాలను అతలాకుతలం చేసింది. ముఖ్యంగా త్రిశూలి, భోటెకోషి పరివాహక ప్రాంతాల్లో నష్టం తీవ్రంగా నమోదైంది. వరద నీటితో పాటు భారీ

మిగతా 3లో..



## పరుగుల పండగ

- హైదరాబాద్ మారథాన్ సూపర్‌హిట్
- 32 వేల మందితో రికార్డు.. జోరుగా 15వ ఎన్ఎండీసి ఈవెంట్

04

## అంగన్వాడీ కొలువుల జాతర

- 15,982 అంగన్వాడీ పోస్టుల భర్తీ
- సెప్టెంబర్ నెలాఖరులోగా నియామకాలు
- 3,100 టీచర్ పోస్టులు
- 12,882 హెల్పర్ పోస్టులు
- ఇంటర్ మార్కులకు 70శాతం వెయిటేజీ
- ఇంటర్వ్యూకు 10శాతం వెయిటేజీ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో అంగన్వాడీ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 15,982 పోస్టులను సెప్టెంబర్ నెలాఖరులోగా భర్తీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది.

మిగతా 3లో..

# భారత్ ఉజ్బెకిస్థాన్ ట్రేడ్ డీల్

మొదటిపేజీ తరువాయి

తగ్గించడం, పెట్టుబడులకు అనుకూల వాతావరణం సృష్టించడం, వ్యాపార సంబంధాలను వేగవంతం చేయడం వంటి చర్యలు తీసుకోనున్నాయి. ఈ కామర్స్, డిజిటల్ ట్రేడ్, చిన్న, మధ్య తరహా సంస్థలకు డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లు, బ్యాంకింగ్ సదుపాయాల విస్తరణకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఫార్మాస్యూటికల్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తులు, ఎలక్ట్రికల్ వస్తువులు, ఆటోమొబైల్స్ రంగాల్లో పెద్ద అవకాశాలు ఉన్నాయని ఇరుదేశాలు గుర్తించాయి. ప్రతిపాదిత ప్రిఫరెన్షియల్ ట్రేడ్ అగ్రిమెంట్‌పై తదుపరి చర్యలను వేగంగా చేపట్టాలని కూడా నిర్ణయించారు. వ్యాపార వర్గాల మధ్య నేరుగా సంబంధాలు పెంచడం ద్వారా కొత్త ఒప్పందాలు, పెట్టుబడులు, సరఫరా గొలుసులు ఏర్పడే అవకాశం ఉంది. దీంతో రెండు మార్కెట్లలో భారతీయ, ఉజ్బెక్ కంపెనీలకు కొత్త అవకాశాలు లభించవచ్చు. ఇరుదేశాల మధ్య వాణిజ్యాన్ని ఐదింతలకు పెంచే ప్రయత్నంలో ప్రభుత్వాలు, పరిశ్రమలు కలిసి పనిచేస్తే లక్ష్యం సాధించే అవకాశాలు మరింత పెరుగుతాయి. మార్కెట్ విస్తరణకు ఇది కూడా దోహదపడుతుంది. ఇంధన రంగంలో కూడా తాజా నిర్ణయాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఉజ్బెకిస్థాన్ నుంచి భారత్‌కు దీర్ఘకాలికంగా యురేనియం సరఫరా చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడంపై ఇరు దేశాలు అంగీకరించాయి. పౌర అణు ఇంధన సహకారంలో ఇది ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు. యురేనియం సరఫరా స్థిరంగా ఉంటే భారత అణు విద్యుత్ రంగానికి దీర్ఘకాలిక ఇంధన భద్రతలో కొంత మద్దతు లభించవచ్చు. దీనితో పాటు కీలక ఖనిజాలు, మైనింగ్, స్వచ్ఛ ఇంధనం, మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, ఆరోగ్యం, ఔషధాలు, ఐటీ రంగాల్లో సహకారం పెంచాలని నిర్ణయించారు. రక్షణ రంగంలో కూడా సంయుక్త అభివృద్ధి, ఉత్పత్తి అవకాశాలను పరిశీలించనున్నారు. సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలు, పరిశ్రమల భాగస్వామ్యంతో ఇరు దేశాల వ్యూహాత్మక సామర్థ్యాలు మరింత బలపడే అవకాశం కనిపిస్తోంది. ఇది భవిష్యత్ సహకారానికి కొత్త దిశను చూపుతోంది. అణు ఇంధనంతో పాటు ఖనిజ వనరుల వినియోగం పెరిగితే ఇరుదేశాల పరిశ్రమలకు కొత్త పెట్టుబడి మార్గాలు తెరుచుకోవచ్చు. దీర్ఘకాలిక సరఫరా ప్రణాళికలు పరిశ్రమలకు స్థిరత్వం ఇస్తాయి. దీంతో ఇంధన భద్రత పెరుగుతుంది. ప్రజల మధ్య సంబంధాల విస్తరణకు కూడా తాజా ఒప్పందాలు ప్రాధాన్యం ఇచ్చాయి. భారత పౌరులకు ఉజ్బెకిస్థాన్ 30 రోజుల వీసా రహిత ప్రవేశం ప్రకటించడం పర్యాటకం, వ్యాపారం, విద్య, సాంస్కృతిక మార్పిడులకు



ఊతమివ్వగలదు. టూరిజం, ఉన్నత విద్య, ఆయుర్వేదం, సంస్కృతి, పర్యావరణం, ఆరోగ్య రంగాల్లో పలు అవగాహన ఒప్పందాలు కుదిరాయి. బౌద్ధ వారసత్వ ప్రదేశాల పరిరక్షణపై కూడా సహకారం పెంచేందుకు చర్యలు తీసుకున్నారు. భారత్‌కు ఉజ్బెకిస్థాన్ మధ్య ఆసియాలో కీలక భాగస్వామిగా ఉండటం వల్ల ఈ సంబంధాలకు భౌగోళిక ప్రాధాన్యం ఉంది. కనెక్టివిటీ మెరుగుపడితే భారత వ్యాపారాలకు మధ్య ఆసియా మార్కెట్లకు చేరుకోవడం సులభమవుతుంది. అదే సమయంలో ఉజ్బెక్ కంపెనీలకు భారత విస్తృత మార్కెట్ అందుబాటులోకి వస్తుంది. విద్యార్థులు, పర్యాటకులు, నిపుణులు, వ్యాపారవేత్తల పరస్పర రాకపోకలు పెరిగితే ప్రజల స్థాయిలో కూడా సంబంధాలు మరింత బలపడతాయి. ఇది రెండు దేశాల మధ్య నమ్మకాన్ని పెంచే మరో మార్గంగా నిలవొచ్చు. ఇలాంటి ప్రజా సంబంధాలు దీర్ఘకాలిక దౌత్య బంధానికి బలమైన పునాదిని నిర్మిస్తాయి. బంధం మరింత బలపడుతుంది. మొత్తంగా చూస్తే భారత్, ఉజ్బెకిస్థాన్ మధ్య సంబంధాలు ఇప్పుడు కొత్త స్థాయిలోకి ప్రవేశించాయి. 5 బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యం కేవలం సంఖ్య కాదు; రెండు ఆర్థిక వ్యవస్థల మధ్య ఉన్న అవకాశాలను పెద్ద స్థాయిలో వినియోగించాలన్న సంకేతం. యురేనియం, కీలక ఖనిజాలు, రక్షణ, డిజిటల్ టెక్నాలజీ, ఫార్మా, విద్య, పర్యాటకం వంటి రంగాలపై దృష్టి పెట్టడం ద్వారా భాగస్వామ్యానికి విస్తృత రూపం వచ్చింది. మధ్య ఆసియాలో ఉజ్బెకిస్థాన్ కీలక స్థానంలో ఉండటంతో భారత్‌కు ఈ సంబంధం వ్యూహాత్మకంగా కూడా ఉపయోగపడుతుంది. మరోవైపు ఉజ్బెకిస్థాన్‌కు భారత పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, ఔషధాలు, సేవల రంగాల్లో ప్రయోజనాలు దక్కే అవకాశం ఉంది. 2030 లక్ష్యాన్ని ఆచరణలోకి తీసుకురావడానికి రెండు దేశాలు స్పష్టమైన రోడ్‌మ్యాప్‌లు, సంయుక్త బృందాలు, వ్యాపార వేదికలు ఏర్పాటు చేయనున్నాయి. అందుకే తాజా పరిణామం భవిష్యత్ భాగస్వామ్యానికి బలమైన పునాది కావచ్చు.

# నీట్ పీజీ పరీక్షలో హైడ్రామా!

**హైదరాబాద్:** నీట్ పీజీ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. దేశవ్యాప్తంగా 2,73,183 మంది విద్యార్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకోగా, 1,300 కేంద్రాల్లో ఎగ్జామ్ నిర్వహించారు. ఇక తెలంగాణలో 17,627 మంది దరఖాస్తు చేసుకోగా, రాష్ట్రవ్యాప్తంగానూ 56 కేంద్రాల్లో నీట్ ప్రశాంతంగా ముగిసింది. రంగారెడ్డి జిల్లా శేరిగూడలో ఓ విద్యార్థి మద్యం తాగి పరీక్ష రాసేందుకు వచ్చాడు. మద్యం మత్తులో ఉన్న అతడిని సిబ్బంది గుర్తించి వెనక్కి పంపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో పరీక్ష జరిగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరకుండా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**విద్యార్థి కోసం గ్రీన్ ఛానల్ :** గచ్చిబౌలి ట్రాఫిక్‌లో చిక్కుకున్న నీట్ పిజి విద్యార్థి వికాస్‌ను రాయదుర్గం పోలీసులు నిమిషాల్లో ఎగ్జామ్ సెంటర్‌కు చేర్చారు. ఉదయం మారథాన్ రన్లో భాగంగా గచ్చిబౌలి రాయదుర్గం మార్గంలో ట్రాఫిక్ జాం ఏర్పడింది. వికాస్ ట్రాఫిక్ చిక్కుకుపోవడంతో సైబరాబాద్ పోలీసులు ఆయన కోసం గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశారు. మారథాన్ ట్రాఫిక్‌ను దాటుకుంటూ రాయదుర్గం పోలీసులు గ్రీన్ ఛానెల్ ద్వారా వికాస్‌ను ఎగ్జామ్ సెంటర్ వద్దకు చేర్చారు. గచ్చిబౌలి రాయదుర్గం మార్గంలో మారథాన్ రన్ ఉన్నందున ట్రాఫిక్ ఉంటుందని సైబరాబాద్ పోలీసులు ముందుగానే ఊహించారు. ఎవరైనా ట్రాఫిక్లో చిక్కుకుపోతే కాల్ చేసేందుకు నెంబర్ కూడా ఏర్పాటు చేశారు.



# రాయదుర్గం గోల్డ్ మైన్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ చుట్టూ భూముల ధరలు పెరుగుతున్న కొద్దీ రాయదుర్గం ప్రభుత్వాలకు గోల్డ్‌మైన్‌గా మారుతోంది. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ఈ ప్రాంత భూములపై ఆసక్తి మాత్రం తగ్గడం లేదు. గత బీఆర్ఎస్ పాలనలో రాయదుర్గం, కోకాపేట్ భూముల వేలం ద్వారా భారీ ఆదాయం సమకూరింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో సాగుతోంది. 2017లో రాయదుర్గంలో ఎకరం గరిష్టంగా రూ.42.59 కోట్లకు అమ్ముడైంది. తొమ్మిదేళ్ల తర్వాత అదే ప్రాంతంలో ఎకరం రూ.269 కోట్ల వరకు ధర పలికింది. అంటే కాలంతో పాటు విలువ ఏ స్థాయిలో పెరిగిందో స్పష్టమవుతోంది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌పై విమర్శలు ఉన్న వేళ కూడా ప్రభుత్వ భూములకు ఇంత భారీ డిమాండ్ రావడం చర్చనీయాంశంగా మారింది. ఆర్థిక ఒత్తిడిలో ఉన్న రాష్ట్ర ఖజానాకు ఈ భూములు కీలక ఆదాయ వనరుగా కనిపిస్తున్నాయి. భవిష్యత్ అవసరాలపై మాత్రం ప్రశ్నలు మొదలయ్యాయి. మార్కెట్ బలాన్ని ఈ ధరలు చూపిస్తున్నాయి. ప్రభుత్వ భూములకు పోటీ పెరుగుతోంది. వేలం పారదర్శకంగా ఉంటే ప్రజలకు ప్రయోజనం కూడా. భూముల విక్రయంపై రాజకీయ విమర్శలు కూడా తీవ్రంగా సాగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఆస్తులను అమ్మడమే లక్ష్యంగా పెట్టుకున్నదని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆరోపిస్తున్నారు. భవిష్యత్ తరాలకు అవసరమైన భూములు తగ్గిపోతున్నాయని, చివరకు ప్రజా అవసరాలకు స్థలాలు దొరకని పరిస్థితి వస్తుందని ఆయన విమర్శిస్తున్నారు. అయితే ఇదే అంశంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్ణయాలు కూడా ఇప్పుడు చర్చకు వస్తున్నాయి. రాయదుర్గం, కోకాపేట్ భూముల విక్రయాలను అప్పటి ప్రభుత్వం భారీగా చేపట్టింది. నాన్‌టాక్స్ ఆదాయంలో భాగంగా ప్రభుత్వ భూముల అమ్మకాలపై బడ్జెట్ అంచనాలు రూపొందించింది. 2017లో రాయదుర్గంలో గౌరా వెంచర్స్ 2.84 ఎకరాలను రూ.130 కోట్లకు కొనుగోలు చేసింది. ఎకరానికి రూ.42.59 కోట్ల ధర నమోదైంది. 2023లో కోకాపేట్ నియోపొలిస్ సమీపంలో ఎకరం రూ.100.75 కోట్లకు చేరింది. ఇప్పుడు రాయదుర్గం ధర మరింత ఎగబాకింది. ఈ నేపథ్యంలో తక్షణ ఆదాయంతో పాటు భవిష్యత్ ఆస్తుల విలువను ప్రభుత్వం లెక్కించాలి. వేలం వివరాలు బహిరంగంగా ఉంచాలి. ప్రభుత్వ భూముల విలువ పెరగడం వెనుక హైదరాబాద్ విస్తరణ ప్రధాన కారణంగా



కనిపిస్తోంది. ఐటీ సంస్థలు, పెద్ద కంపెనీలు, అంతర్జాతీయ కార్యాలయాలు, విలాసవంతమైన నివాస ప్రాజెక్టులు నగర పశ్చిమ ప్రాంతాలపై డిమాండ్ పెంచాయి. రహదారులు, మెట్రో విస్తరణ, కనెక్టివిటీ, వాణిజ్య కార్యకలాపాలు కూడా భూమి ధరలకు బలం ఇచ్చాయి. రాయదుర్గం నుంచి కోకాపేట్ వరకు ఉన్న ప్రాంతం ఇప్పుడు నగర ఆర్థిక భౌగోళికంలో కీలక కేంద్రంగా మారింది. అందుకే ప్రభుత్వానికి చెందిన ప్రతి ఎకరం విలువైన ఆస్తిగా మారుతోంది. భూమిని ఖాళీగా ఉంచడం కన్నా వేలం ద్వారా ఆదాయం పొందాలని పాలకులు భావిస్తున్నారు. ఈ ఆదాయంతో సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు నిధులు సమకూర్చుకోవచ్చని వాదన ఉంది. మరోవైపు భూమి ఒకసారి అమ్మితే తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావడం కష్టం. అందుకే తక్షణ ఆదాయం, దీర్ఘకాల ప్రజా ప్రయోజనం మధ్య సమతుల్యత అవసరం. ప్రభుత్వ భూముల వినియోగంపై ముందస్తు ప్రణాళిక ఉంటే నగరాభివృద్ధికి ఉపయోగపడుతుంది. పార్కులు, పాఠశాలలకు భూమిని కేటాయించడం సమంజసం. రాయదుర్గం భూముల కథలో మరో కీలక అంశం ఆక్రమణల వివాదం. గత పాలనలో ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. చెరువులు, నాలాలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణలో నిర్లక్ష్యం జరిగిందని కూడా విమర్శలు ఉన్నాయి. హైడ్రా రంగంలోకి వచ్చిన తర్వాత ఆక్రమణలపై చర్యలు వేగం పుంజుకున్నాయి. రాయదుర్గం, కోకాపేట్ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ, చెరువుల రక్షణపై చర్చ పెరిగింది. ఇదే సమయంలో ప్రభుత్వ భూముల మానెటైజేషన్‌కు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. ఒకవైపు ఆక్రమణలను తొలగించి ఆస్తులను రక్షించడం, మరోవైపు వాటిని వేలం వేసి ఆదాయం పొందడం జరుగుతోంది. ఈ రెండు చర్యల మధ్య స్పష్టమైన విధానం అవసరం. ప్రజా ఆస్తుల విలువ పెరిగినప్పుడు వాటిని అమ్మడం మాత్రమే పరిష్కారం కాదని నిపుణులు భావిస్తున్నారు. నగర భవిష్యత్ అవసరాలు, ప్రజా మౌలిక వసతులు, పచ్చదనం, రవాణా అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలి. ప్రభుత్వ ఆస్తుల విషయంలో స్పష్టమైన డేటాతో ప్రజలకు వివరాలు ఇవ్వడం ముఖ్యం. అమ్మకాలు, ఆదాయం, వినియోగంపై సమాచారం బహిరంగంగా ఉండాలి. రాయదుర్గం ధరలు చెప్పే పెద్ద సందేశం హైదరాబాద్ రియల్ ఎస్టేట్ సామర్థ్యం ఇంకా బలంగానే ఉందని సూచిస్తోంది. హైడ్రా చర్యలతో మార్కెట్ దెబ్బతిన్నదని విపక్షాలు చెబుతున్న సమయంలో ప్రభుత్వ వేలంలో ఎకరానికి వందల కోట్ల ధర రావడం ఆసక్తికర పరిణామం. అయితే భారీ ధరలు వస్తున్నాయన్న కారణంతో ప్రభుత్వ భూములన్నింటినీ అమ్మడం సరైన వ్యూహమా అన్న ప్రశ్న నిలుస్తోంది. ఈ భూములు భవిష్యత్ తరాలకు మిగిలే ప్రజా సంపద. ప్రభుత్వం తక్షణ ఆదాయం కోసం వాటిని వినియోగిస్తే స్పష్టమైన విధానం, పారదర్శక వేలం, ప్రజా ప్రయోజనాల పర్యవేక్షణ తప్పనిసరి. బీఆర్ఎస్ కాలంలో మొదలైన భూముల మానెటైజేషన్ విధానం కాంగ్రెస్ పాలనలో కొనసాగుతోంది. పార్టీలు మారినా ప్రభుత్వ భూములపై ఆలోచనా విధానం పెద్దగా మారలేదన్న అభిప్రాయం బలపడుతోంది. రాయదుర్గం ఇక సాధారణ భూమి కాదు. అది రాష్ట్ర ఖజానాకు బంగారు బాతు గుడ్డు లాంటి ఆస్తిగా మారింది. కానీ ఒక్కసారి అమ్మిన భూమి తిరిగి రాదు. అందుకే రాయదుర్గం భూముల విక్రయం కేవలం ఆదాయ అంశం కాదు.

# క్వ్యార్ పేరుతో రేవంత్ రెడ్డి కుట్ర

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

22ఎ నిషేధిత భూముల వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు డిమాండ్ చేశారు. ఈ అంశంపై సెప్టెంబర్ 5న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాకు ప్రజలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలనలో ఆయన కుటుంబం సంతోషంగా ఉంటే, రేవంత్ పాలనలో ఆయన సోదరులు సంతోషంగా ఉన్నారని విమర్శించారు. సంతోషంగా ఉండాల్సింది పాలకులు కాదని, ప్రజలని స్పష్టం చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా బీజేపీ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 22ఎ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం న్యాయపరమైన విచారణ అవసరమని చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే పునఃపరిశీలించాలని కోరారు. సమస్యను రాజకీయ కోణంలో కాకుండా ప్రజల హక్కుల కోణంలో చూడాలని సూచించారు. భూములపై స్పష్టత లేకపోవడం వల్ల యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించాలని చెప్పారు. విచారణ పారదర్శకంగా జరిగితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రజలకు పూర్తి సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ కారణంగా రాష్ట్రంలో క్రైమ్‌రేట్ పెరుగుతోందని రామచందర్‌రావు ఆరోపించారు. క్వ్యార్ పేరుతో హైదరాబాద్ ప్రజలను రేవంత్ రెడ్డి క్రష్ చేస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి 30 శాతం కమీషన్లు వసూలు చేసి ఢిల్లీకి పంపిస్తున్నారని ఆరోపించారు. 43 శాతం నేరాలు డ్రగ్స్ ప్రభావంతో పెరిగాయని పేర్కొంటూ, మాదకద్రవ్యాలను ఎందుకు పూర్తిస్థాయిలో అరికట్టలేకపోతున్నారని




ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. యువతకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సక్రమంగా అందడం లేదని, ఉద్యోగ అవకాశాలు తగ్గాయని విమర్శించారు. విద్యార్థులు, యువత ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. ఈటల రాజేందర్ 22ఎ అంశంపై చేస్తున్న పోరాటాన్ని ప్రశంసించారు. నూతన జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. కాలేజీలు, యువత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని కోరారు. నేరాల నియంత్రణతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఉద్యోగాలపై స్పష్టమైన ప్రణాళిక ప్రకటించాలని డిమాండ్. నూతన జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఈటల రాజేందర్ తనను తండ్రిలా నడిపిస్తున్నారని చెప్పారు. మహబూబ్‌నగర్ వంటి వెనుకబడిన ప్రాంతం నుంచి వచ్చిన తాను, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తున్నానని తెలిపారు. భార్య వనిత, పిల్లల సహకారం వల్లే నాయకుడిగా ముందుకు సాగుతున్నానని చెప్పారు. విద్యార్థి ఉద్యమ సమయంలో కేసులు నమోదైనా రామచందర్ అన్న బెయిల్ ఇప్పిస్తారనే ధైర్యం ఉండేదని గుర్తుచేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఫుల్‌టైమర్‌గా పనిచేసిన రోజుల్లో ఒక్కపూట తింటూ కష్టపడ్డామని తెలిపారు. తల్లిదండ్రుల మాటను ఎప్పుడూ జవదాటలేదని చెప్పారు. నక్సలైట్ల నుంచి బెదిరింపులు వచ్చినా దేశం కోసం జీవిస్తానని నిర్ణయించుకున్నానన్నారు. ఈటల రాజేందర్ పేదల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో బీజేపీలోకి వచ్చానని తెలిపారు. పేద కుటుంబాల పిల్లలకు విద్య అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థి ఉద్యమంలో నేర్చుకున్న క్రమశిక్షణను రాజకీయ జీవితంలోనూ కొనసాగిస్తున్నానని చెప్పారు. కార్యకర్తల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని స్పష్టం తెలిపారు. మల్కాజిగిరిలో బీజేపీని గెలిపించేందుకు కార్యకర్తలు శక్తికి మించి పనిచేయాలని గిరివర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. సహనం కోల్పోకుండా, కమిట్మెంట్‌తో ముందుకు సాగాలని సూచించారు. రాబోయే కాలం బీజేపీదే నని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తన పదవితో పార్టీకి మంచి పేరు తీసుకొస్తానని, ఎవరూ తలవంచుకునే పరిస్థితి రానివ్వనని హామీ ఇచ్చారు. సనాతన ధర్మం, దేశాన్ని విమర్శించే వారిని ప్రశ్నించాలని కోరారు. ఆరు గ్యారెంటీల అమలులో వైఫల్యాలపై రేవంత్ రెడ్డిని నిలదీసేందుకు కార్యాలయం కేంద్రంగా పనిచేస్తుందని చెప్పారు. కేసీఆర్ పాలనలో జరిగిన అవినీతిని ప్రజల ముందుకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. కాషాయ జెండాను ఎగురవేయడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో విజయం సాధించడమే ప్రధాన లక్ష్యమని చెప్పారు. గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిపై పోరాటాలు నిర్వహించాలని చెప్పారు. విజయం ఖాయం అని చెప్పారు. కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి సమన్వయం కీలకమని చెప్పారు. పదవీకాలం ముగిసిన తర్వాత కూడా ప్రజలు, కార్యకర్తలు గుర్తుపెట్టుకునేలా నాయకులు పనిచేయాలని సూచించారు. మల్లారెడ్డి మాట్లాడుతూ, జిల్లా అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ ఉన్న సమయంలో గిరివర్ధన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారని, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా అందరూ కలసి పనిచేయాలని కోరారు. కాచం వెంకటేశ్వర్లు గిరివర్ధన్ రెడ్డితో ఏబీవీపీలో కలిసి పనిచేశానని చెప్పారు. ఎవరినైనా సముదాయించి పార్టీ లైన్‌లో నడిపించగల సామర్థ్యం ఆయనకు ఉందని ప్రశంసించారు. వయసు తక్కువైనా అనుభవం ఎక్కువగా ఉందని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షురాలు జయశ్రీ, కొల్లి మాధవి, రవి నాయక్, రంగారెడ్డి, తాడూరి శ్రీనివాస్, కట్టా సుధాకర్, సుధాకర్ గాండే, పాపారావు, గోపురమణరెడ్డి, జెన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, వికె మహేష్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి నాయకుడికి గుర్తింపు లభించేలా పనిచేస్తామని నాయకులు తెలిపారు. కార్యాలయం కార్యకర్తలకు అందుబాటులో ఉండే కేంద్రంగా మారాలని ఆకాంక్షించారు. సమస్యలపై వేగంగా స్పందించాలని సూచించారు.

# బీఆర్ఎస్‌ను కబ్జా చేయడానికి దిగజారినవ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**


మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. పదవులు, పైసల కోసం హరీశ్‌రావు ఎంతకైనా దిగజారుతారంటూ ఆరోపించారు. గతంలో యువతను రెచ్చగొట్టి శవ రాజకీయాలు చేశారని, అధికారంలో ఉన్న సమయంలో మంత్రి పదవిని అడ్డుపెట్టుకొని ఆసుపత్రులతో పాల వ్యాపారం చేశారంటూ పొంగులేటి మండిపడ్డారు. ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీని కబ్జా చేసేందుకు మరింత దిగజారుతున్నారని విమర్శించారు. కేసీఆర్ ఆరోగ్యం బాగుండకూడదని హరీశ్‌రావు క్షుద్రపూజలు చేయించారని కవిత స్వయంగా చెప్పిన విషయాన్ని పొంగులేటి ప్రస్తావించారు. దీంతో హరీశ్‌రావు వ్యక్తిత్వం ఎంత దిగజారిందో ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. రాజకీయాల్లో ప్రత్యర్థులపై ఆరోపణలు సాధారణమే అయినా, కుటుంబ సభ్యుల ఆరోగ్యం చుట్టూ ఇలాంటి వివాదాలు రావడం మాత్రం తీవ్ర చర్చకు దారితీస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల దృష్టిలో ఇవి రాజకీయ విలువలను ప్రశ్నించే అంశాలుగా మారుతున్నాయని తెలిపారు. రాజకీయాల్లో ప్రజల విశ్వాసమే బలం అని మంత్రి చెప్పారు. వ్యక్తిగత రాజకీయాలకు ప్రజలు సమాధానం ఇస్తారని హెచ్చరించారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు మొదటి ప్రాధాన్యమని స్పష్టం చేశారు. హరీశ్‌రావు ప్రతిరోజూ సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మడం లేదని పొంగులేటి శ్రీనివాస్‌రావు అన్నారు. రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయడం వరకు పరిమితమైతే అది రాజకీయ పోరాటంలో భాగమవుతుందని, కానీ వ్యక్తిగత దూషణలు, నిరాధార ఆరోపణలు హద్దులు దాటుతున్నాయని ఆయన మండిపడ్డారు. ధరణి వ్యవస్థలో గత ప్రభుత్వం చేసిన అక్రమాలు, భూదోపిడీ, కబ్జాలకు సంబంధించిన అంశాలను బయటకు తీస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియా ప్రచారాలతో వాస్తవాలను దాచలేరని చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరకుండా అడ్డుకునేందుకు ప్రతిపక్షం చేస్తున్న ప్రయత్నాలు ఫలించవని తెలిపారు. ప్రతి ఆరోపణకు సమాధానం ఇవ్వడం కన్నా, పాలనలో చేసిన పనులతో ప్రజల నమ్మకం గెలుచుకోవడమే తమ లక్ష్యమని చెప్పారు. అందుకే ప్రభుత్వంపై వస్తున్న విమర్శలను ప్రజలు వాస్తవాలతో పోల్చి చూడాలని సూచించారు. రాజకీయ ప్రచారంలో నిజానిజాలను గుర్తించడం అత్యంత ముఖ్యమని వివరించారు. నిజమైన సమాచారం కోసం ప్రజలు వివరాలను పరిశీలించాలని సూచించారు. విమర్శలకు ఆధారాలు ఉండాలని చెప్పారు. తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిరస్కరిస్తారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చడమే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం లక్ష్యమని పొంగులేటి చెప్పారు. రాష్ట్రంలో గుడిసెలు లేని తెలంగాణను నిర్మించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పేదలకు ఇళ్లు, మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు అందించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని వివరించారు. ప్రతిపక్షాలు ఎన్ని రాజకీయ వ్యూహాలు పన్నినా అభివృద్ధి కార్యక్రమాలు ఆగవని స్పష్టం చేశారు. ప్రజలకు మంచి పాలన అందించడమే తమ ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు. రాజకీయ విమర్శలకు సమాధానం ఇవ్వడానికి ప్రతి రోజూ సమయం కేటాయించకుండా, ప్రజల సమస్యలను పరిష్కరించడంపైనే దృష్టి పెడతామని చెప్పారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇళ్ల నిర్మాణం పూర్తయితే పేద కుటుంబాల్లో భద్రత, గౌరవం పెరుగుతుందని, రాష్ట్ర అభివృద్ధికి అది బలమైన పునాది అవుతుందని చెప్పారు. ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. పేదల జీవితాల్లో స్థిరమైన మార్పు తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు. ధరణి పేరుతో జరిగిన భూదోపిడీపై సమగ్రంగా దర్యాప్తు కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. గత పాలనలో భూములకు సంబంధించిన వ్యవహారాల్లో సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అధికారుల వద్దకు తిరిగినా పరిష్కారం దొరకని పరిస్థితులు ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఇప్పుడు అలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. అక్రమాలకు పాల్పడిన వారు ఎంత ప్రభావవంతులైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు. సోషల్ మీడియాలో పెయిడ్ ప్రచారం ద్వారా ప్రజల అభిప్రాయాన్ని మార్చలేరని చెప్పారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజలు స్వయంగా నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. ప్రతిపక్షం విమర్శలు చేస్తే వాటిని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కొంటామని, కానీ తప్పుడు సమాచారాన్ని మాత్రం వాస్తవాలతో తిప్పికొడతామని తెలిపారు. భూముల వ్యవహారంలో బాధితులకు న్యాయం చేయడం, అక్రమాలను వెలికితీయడం, భవిష్యత్‌లో ఇలాంటి సమస్యలు రాకుండా వ్యవస్థను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రాధాన్యత అని వివరించారు.



# కేబినెట్ రీసెట్?

మొదటిపేజీ తరువాయి

చుట్టూ ఏర్పడిన వివాదం నేపథ్యంలో, ఒక్క వ్యక్తిపై చర్య తీసుకున్నట్టుగా కాకుండా మొత్తం రీషఫ్లింగ్‌లో భాగంగా మార్పులు చేస్తే రాజకీయంగా సులభంగా ఉంటుందన్న అభిప్రాయం పార్టీలో వినిపిస్తోంది. మార్పులు జరిగితే పనితీరుకు ప్రాధాన్యం ఇవ్వాలన్న డిమాండ్ వినిపిస్తోంది. దీంతో మంత్రుల్లో ఉత్కంఠ పెరిగింది. మరోవైపు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా చర్చకు కేంద్రంగా మారాయి. కాంగ్రెస్‌లో కొందరు నేతలు లైన్ దాటి మాట్లాడుతున్నారని, గ్రూపు తగాదాలు పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పార్టీ క్రమశిక్షణను కట్టడి చేయాల్సిన అవసరం ఉందని, లేకపోతే భవిష్యత్‌లో నష్టం తప్పదని గుత్తా సూచించారు. ఇదే సమయంలో కేబినెట్‌లో మార్పులు అవసరమని, ప్రస్తుత మంత్రులను షఫ్లింగ్ చేస్తే ప్రభుత్వానికి కొత్తదనం వస్తుందని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడని, ఆయనకు ఆటంకాలు లేకుండా పనిచేసే అవకాశం ఇవ్వాలని కూడా గుత్తా వ్యాఖ్యానించారు. ఈ మాటలు సాధారణ రాజకీయ విశ్లేషణగా కనిపించినా, ప్రస్తుత కాంగ్రెస్ పరిస్థితుల్లో వీటికి ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. పీసీసీ చీఫ్ వ్యాఖ్యలకు దాదాపు వెంటనే మండలి చైర్మన్ కూడా రీషఫ్లింగ్‌పై మాట్లాడటంతో, కేబినెట్ మార్పులపై పార్టీ స్థాయిలో ఏదైనా కసరత్తు జరుగుతోందా అన్న సందేహాలు మొదలయ్యాయి. పార్టీ భవిష్యత్ విజయానికి క్రమశిక్షణ, సమన్వయం, పనితీరు మూడు అంశాలు కీలకంగా మారాయి. రీషఫ్లింగ్‌ను వ్యూహాత్మక చర్యగా చూడాలి. ఇప్పటివరకు తెలంగాణ కేబినెట్‌లో ఖాళీగా ఉన్న రెండు స్థానాల భర్తీపైనే ప్రధానంగా చర్చ సాగింది. ఈ రెండు పదవుల కోసం పలువురు ఆశావహులు ఢిల్లీ వెళ్లి పార్టీ పెద్దలను కలసి తమకు అవకాశం ఇవ్వాలని కోరారు. అయితే పోటీదారుల



సంఖ్య ఎక్కువగా ఉండటంతో నిర్ణయం వాయిదా పడుతూ వచ్చింది. ఇప్పుడు మొత్తం కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించే అవకాశం చర్చలోకి రావడంతో సమీకరణాలు మారుతున్నాయి. ఎవరి శాఖ మార్చాలి, ఎవరిని కొనసాగించాలి, ఎవరికి కొత్త బాధ్యతలు ఇవ్వాలి, ఖాళీల్లో ఎవరిని తీసుకోవాలి అన్న ప్రశ్నలు ముందుకొస్తున్నాయి. రెండున్నరేళ్ల పాలనలో మంత్రుల పనితీరుపై సీఎం రేవంత్‌రెడ్డి వద్ద స్పష్టమైన సమాచారం ఉండే అవకాశం ఉంది. దాని ఆధారంగా శాఖల మార్పులు జరిగే అవకాశముంది. కొందరికి కీలక శాఖలు దక్కవచ్చు, మరికొందరి బాధ్యతలు తగ్గవచ్చు. కొత్త ముఖాలకు అవకాశం ఇస్తే ప్రభుత్వం పనితీరులో మార్పు కనిపించే ఛాన్స్ ఉంటుంది. అయితే తుది నిర్ణయం సీఎం, కాంగ్రెస్ అధిష్టానం చర్చల తర్వాతే స్పష్టమవుతుంది. ఆశావహుల్లో ఉత్కంఠ పెరిగింది. మొత్తంగా చూస్తే తెలంగాణ కేబినెట్ రీసెట్‌పై వస్తున్న సంకేతాలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా సుమారు రెండేళ్ల సమయం ఉండటంతో, చివరి దశ పాలనకు ముందే టీమ్‌ను మార్చి పనితీరును పెంచాలన్న ఆలోచన కాంగ్రెస్‌లో ఉండొచ్చన్న చర్చ సాగుతోంది. కొండా సురేఖ వివాదం కూడా ఈ ప్రక్రియకు మరో కోణాన్ని జోడించింది. ఆమెపై మాత్రమే చర్య తీసుకుంటే అది వ్యక్తిగత నిర్ణయంగా కనిపించే అవకాశం ఉంది. మొత్తం రీషఫ్లింగ్ జరిగితే మాత్రం రాజకీయ సమతుల్యతతో నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ చూపించగలదు.

# అంగన్వాడీ కొలువుల జాతర

**మొదటిపేజీ తరువాయి**



ఇందులో 3,100 అంగన్వాడీ టీచర్ పోస్టులు, 12,882 అంగన్వాడీ హెల్పర్ పోస్టులు ఉన్నాయి. నియామక ప్రక్రియను జిల్లా స్థాయిలో నిర్వహించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేసింది. దీంతో ఇంటర్ చదివిన ఉద్యోగార్థులకు భారీగా అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది కొరతను తగ్గించేందుకు ప్రభుత్వం ఈ నియామకాలను చేపడుతోంది. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకు ఇది ముఖ్యమైన అవకాశం. నోటిఫికేషన్ విడుదలైన వెంటనే అర్హతలు పరిశీలించి దరఖాస్తు చేయడం కీలకం. అభ్యర్థులు అధికారిక ప్రకటనలను క్రమం తప్పకుండా గమనించాలి. దరఖాస్తు తేదీలను మిస్ కాకుండా ముందుగానే సిద్ధంగా ఉండాలి. ముఖ్యంగా మహిళా అభ్యర్థులు తమకు అందుబాటులో ఉన్న స్థానిక అవకాశాలను పరిశీలించాలి. నియామక ప్రక్రియ వేగంగా సాగనున్న నేపథ్యంలో ముందస్తు సన్నద్ధత ఎంతో ఉపయోగపడుతుంది. రాష్ట్రంలోని రెండు జోన్ల పరిధిలో అంగన్వాడీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జోన్1లో 1,853 అంగన్వాడీ టీచర్ పోస్టులు, 7,737 హెల్పర్ పోస్టులు కలిపి మొత్తం 9,590 ఖాళీలు ఉన్నాయి. జోన్2లో 1,247 టీచర్ పోస్టులు, 5,145 హెల్పర్ పోస్టులు ఉన్నాయి. రెండు జోన్లను కలిపితే 15,982 పోస్టులు భర్తీ కానున్నాయి. అంగన్వాడీ టీచర్, హెల్పర్ పోస్టులకు ఇంటర్ ఉత్తీర్ణతను ప్రధాన విద్యార్హతగా నిర్ణయించారు. ఎంపిక విధానం ఇంటర్వ్యూ ఆధారంగా కొనసాగుతుంది. జిల్లా స్థాయిలోనే నియామక ప్రక్రియ నిర్వహించనున్నారు. దీనివల్ల స్థానికంగా ఉద్యోగం పొందాలని చూస్తున్న అభ్యర్థులకు అవకాశం పెరుగుతుంది. ప్రతి జిల్లా ఖాళీల వివరాలను ప్రత్యేకంగా ప్రకటించే అవకాశం ఉంది. అందుకే అభ్యర్థులు తమ జిల్లాకు సంబంధించిన ప్రకటనను జాగ్రత్తగా పరిశీలించాలి. జోన్1లోనే అత్యధిక ఖాళీలు ఉండటంతో అక్కడ పోటీ కూడా ఎక్కువగా ఉండొచ్చు. జోన్2 అభ్యర్థులు తమ పరిధిలోని ఖాళీలను ప్రత్యేకంగా గమనించాలి. పోస్టుల వారీ వివరాలు తెలుసుకుని సరైన విభాగానికి దరఖాస్తు చేయాలి. స్థానిక నిబంధనలు వర్తిస్తే వాటిని ముందుగానే తెలుసుకోవాలి. అర్హత ఉన్న అభ్యర్థులు అవకాశం కోసం ఆలస్యం చేయకూడదు. ఈ ఉద్యోగాల ఎంపికలో ఇంటర్మీడియట్ మార్కులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. మొత్తం ఎంపికలో ఇంటర్ మార్కులకు 70 శాతం వెయిటేజీ కేటాయించారు. ఇంటర్వ్యూకు మరో 10 శాతం వెయిటేజీ ఉంటుంది. అంటే కేవలం ఇంటర్ మార్కులు మాత్రమే కాకుండా ఇంటర్వ్యూలో చూపించే ప్రతిభ కూడా కీలకంగా మారనుంది. ప్రత్యేక కేటగిరీల అభ్యర్థులకు ప్రభుత్వం అదనపు వెయిటేజీ ప్రకటించింది. అనాథ అభ్యర్థులకు 10 శాతం, వితంతువులకు 5 శాతం, దివ్యాంగులకు 5 శాతం వెయిటేజీ ఇవ్వనున్నారు. ఎంపికలో ప్రతి మార్కు విలువైనదే కావడంతో అభ్యర్థులు తమ విద్యా ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలి. ఇంటర్వ్యూకు వెళ్లే వారు సాధారణ ప్రశ్నలకు స్పష్టంగా సమాధానాలు చెప్పేలా సిద్ధమవ్వాలి. వ్యక్తిగత వివరాల్లో తప్పులు లేకుండా దరఖాస్తు చేయాలి. అధికారిక నిబంధనలను తప్పకుండా పాటించాలి. ఇంటర్‌లో మంచి మార్కులు సాధించిన అభ్యర్థులకు మెరిట్ పరంగా ప్రయోజనం ఉండొచ్చు. ప్రత్యేక వెయిటేజీ పొందే వారు అందుకు సంబంధించిన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలి. ఇంటర్వ్యూ సమయంలో ఆత్మవిశ్వాసంతో సమాధానాలు ఇవ్వడం ఉపయోగపడుతుంది. తుది మెరిట్ నిబంధనలు నోటిఫికేషన్‌లో స్పష్టంగా ఉంటాయి. అందుకే అభ్యర్థులు ఊహాగానాలపై ఆధారపడకుండా అధికారిక వివరాలను మాత్రమే నమ్మాలి. సెప్టెంబర్ నెలాఖరులోగా మొత్తం పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం స్పష్టమైన గడువు విధించింది. దీంతో ఖాళీల భర్తీ ప్రక్రియను అధికారులు వేగవంతం చేయనున్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. మిగిలిన జిల్లాల్లో కూడా ప్రక్రియ ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. అభ్యర్థులు తమ జిల్లా అధికారిక వెబ్‌సైట్, సంబంధిత శాఖ ప్రకటనలను గమనించడం చాలా ముఖ్యం. నోటిఫికేషన్‌లో పేర్కొన్న వయసు, స్థానికత, విద్యార్హత, ఇతర నిబంధనలను ముందుగా పరిశీలించాలి. అప్లికేషన్ చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా దరఖాస్తు చేయడం మంచిది. అవసరమైన ధ్రువపత్రాల స్కాన్లు సిద్ధంగా ఉంచుకోవాలి. దరఖాస్తు సమర్పించిన తర్వాత వివరాలను మరోసారి తనిఖీ చేయాలి. ఎంపిక ప్రక్రియలో ఎలాంటి సందేహాలు ఉన్నా అధికారిక సమాచారం ఆధారంగానే నిర్ణయం తీసుకోవాలి. నోటిఫికేషన్‌లో ఇచ్చిన దరఖాస్తు విధానాన్ని మాత్రమే అనుసరించాలి. ఫీజు ఉంటే నిర్ణీత సమయంలో చెల్లించాలి. దరఖాస్తు రసీదును భద్రంగా ఉంచుకోవడం మంచిది. ఇంటర్వ్యూ తేదీ కోసం అధికారిక ప్రకటనలను గమనించాలి. చివరి నిమిషంలో సాంకేతిక సమస్యలు రాకుండా ముందుగానే అప్లికేషన్ పూర్తి చేయడం ఉత్తమం. అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది కొరత తగ్గించడం ఈ నియామకాల ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం చెబుతోంది. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందే సేవలు సక్రమంగా కొనసాగేందుకు ఖాళీ పోస్టులను త్వరగా భర్తీ చేయనున్నారు.

# తెలంగాణ ఓటర్లకు బిగ్ రిలీఫ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణ ఓటర్లకు ఎన్నికల శాఖ కీలక సౌకర్యం కల్పించింది. ఓటరు వివరాల ఆన్‌లైన్ వెరిఫికేషన్ కోసం ఉపయోగిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పోర్టల్‌లో ఉన్న సాంకేతిక సమస్యను అధికారులు పరిష్కరించారు. ఇప్పటివరకు నోటీసులు అందుకున్న ఓటర్లు తమ వివరాలు నిర్ధారించేందుకు పరిమితమైన కొన్ని పత్రాలపైనే ఆధారపడాల్సి వచ్చేది. దీంతో పుట్టిన తేదీకి సంబంధించిన సర్టిఫికెట్, పదో తరగతి మెమో, పాస్‌పోర్ట్ లాంటి పత్రాలు అందుబాటులో లేని వారికి ఇబ్బందులు ఎదురయ్యాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు, వృద్ధులు, చదువు తక్కువగా ఉన్నవారు ఈ ప్రక్రియను పూర్తి చేయడం కష్టంగా మారింది. తాజా మార్పుతో ఈ సమస్యకు సులభమైన పరిష్కారం లభించింది. ఎస్ఐఆర్ నోటీసు వచ్చిన ఓటర్లు ఇప్పుడు తమ వద్ద ఉన్న అర్హత కలిగిన పత్రాల్లో ఏదో ఒకదాన్ని పోర్టల్‌లో నేరుగా అప్‌లోడ్ చేయవచ్చు. దీనివల్ల ఓటరు ధ్రువీకరణ ప్రక్రియ మరింత సులభంగా మారనుంది. ప్రజలకు అవసరమైన పని ఇంటి నుంచే పూర్తయ్యే మార్గం ఏర్పడింది. పాత ఆన్‌లైన్ వ్యవస్థలో పత్రాల ఎంపిక చాలా పరిమితంగా ఉండేది. పోర్టల్‌లో కనిపించే డ్రాప్‌డౌన్ జాబితాలో బర్త్ సర్టిఫికెట్, టెన్త్ మెమో, పాస్‌పోర్ట్ మాత్రమే ఎంపికలుగా కనిపించేవి. ఈ మూడు పత్రాలు లేని ఓటర్లు తమకు ఉన్న ఇతర ప్రభుత్వ ఆధారాలను సమర్పించేందుకు అవకాశం లేక ఇబ్బంది పడేవారు. సమస్యను హం ఫౌండేషన్‌కు చెందిన న్యాయవాదులు నేహా అమీన్, ఖుద్సియా తబస్సుమ్ ఎన్నికల ప్రధాన అధికారి దృష్టికి తీసుకెళ్లారు. సాధారణ ప్రజలకు డిజిటల్ ప్రక్రియలో ఎదురవుతున్న అడ్డంకులను వారు వివరించారు. ఈ అంశాన్ని పరిశీలించిన అధికారులు పోర్టల్‌లోని డ్రాప్‌డౌన్ మెనూను అప్‌డేట్ చేశారు. తాజా మార్పు తర్వాత ఓటర్లు తమ వద్ద ఉన్న సరైన అధికారిక పత్రాన్ని ఎంచుకుని అప్‌లోడ్ చేసే అవకాశం పొందారు. దీంతో డాక్యుమెంట్ ఎంపికలో ఉన్న పరిమితి తొలగింది. ముఖ్యంగా పాత రికార్డులు మాత్రమే ఉన్న కుటుంబాలకు ఈ మార్పు ఎంతో ఉపయోగపడనుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఓటర్లకు ఇది ఉపశమనం కలిగించనుంది. ఆన్‌లైన్ ప్రక్రియ వేగంగా పూర్తయ్యే అవకాశం పెరిగింది. తాజా ఎస్ఐఆర్ పోర్టల్‌లో పదకొండు రకాల అధికారిక పత్రాలను ఉపయోగించుకునే అవకాశం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు జారీ చేసిన ఉద్యోగి లేదా పెన్షనర్ ఐడీ కార్డులు ఉన్నాయి. జూలై ఒకటి, 1987కి ముందు బ్యాంకులు, పోస్టాఫీసులు, ఎల్ఐసీ, స్థానిక సంస్థలు జారీ చేసిన పత్రాలు కూడా అంగీకరించబడతాయి. మున్సిపల్ సంస్థ లేదా గ్రామ పంచాయతీ ఇచ్చిన బర్త్ సర్టిఫికెట్, చెల్లుబాటులో ఉన్న భారత పాస్‌పోర్ట్, గుర్తింపు పొందిన విద్యా బోర్డుల టెన్త్ మెమో లేదా మార్కుల పట్టికను సమర్పించవచ్చు. ప్రభుత్వం జారీ చేసిన శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రం, అటవీ హక్కుల సర్టిఫికెట్ కూడా ఎంపికల్లో ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కుల ధ్రువీకరణ పత్రాలు ఉపయోగించవచ్చు. స్థానిక సంస్థల ఫ్యామిలీ రిజిస్టర్ లేదా సంబంధిత కుటుంబ రికార్డులు, ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు లేదా భూమి పట్టా, అలాట్‌మెంట్ పత్రాలు, పాత ఓటరు జాబితాకు సంబంధించిన ఆధారాలను సమర్పించవచ్చు. ఇలా విభిన్న పత్రాలకు అవకాశం కల్పించడం ద్వారా ధ్రువీకరణ ఇప్పుడు మరింత అందుబాటులోకి వచ్చింది. ఈ మార్పు వల్ల పత్రాల విషయంలో ఇబ్బంది పడుతున్న వృద్ధులు, గ్రామీణ ఓటర్లు, పాత రికార్డులపై ఆధారపడే కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుంది. ఉదాహరణకు ఎవరి వద్ద బర్త్ సర్టిఫికెట్ లేకపోయినా ప్రభుత్వం ఇచ్చిన నివాస ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ, పాత భూమి పత్రం, ఓటరు జాబితా ఆధారం ఉంటే దాన్ని ఉపయోగించే అవకాశం ఉంటుంది. దీంతో ఒక్క పత్రం లేకపోయిందనే కారణంతో ఆన్‌లైన్ వెరిఫికేషన్ ఆగిపోవాల్సిన పరిస్థితి తగ్గుతుంది. గతంలో సరైన డాక్యుమెంట్ దొరకక ఎన్నికల కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చిన వారు ఇప్పుడు ఇంటి నుంచే ప్రక్రియ పూర్తి చేయగలరు. డిజిటల్ సేవలు అంతగా పరిచయం లేని వృద్ధులకు కుటుంబ సభ్యుల సహాయంతో పని సులభంగా పూర్తవుతుంది. ఇంటి వద్ద నుంచే అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవచ్చు. దీనివల్ల ఆందోళన తగ్గుతుంది. గ్రామాల్లో నివసించే ప్రజలకు ప్రయాణ ఖర్చు ఆదా అవుతుంది. ఓటరు వివరాలు సరిగ్గా నమోదు కావడానికి అవసరమైన ఆధారం అందించే అవకాశం పెరుగుతుంది. దీనివల్ల ఎన్నికల జాబితాలో అర్హులైన పౌరుల వివరాలు నిలిచే అవకాశాలు మెరుగుపడతాయి. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఉద్దేశం అర్హులైన ఓటర్ల వివరాలను సరిచూసి ఎన్నికల జాబితాను మరింత ఖచ్చితంగా తయారు చేయడం. అందుకే ధ్రువీకరణ కోసం పత్రాలను సమర్పించే మార్గం సులభంగా ఉండటం అవసరం. తాజాగా పోర్టల్‌లో చేసిన మార్పు ఆ దిశగా ఉపయోగపడనుంది. పత్రాల ఎంపిక పెరగడంతో ఓటర్లు తమ వద్ద ఉన్న అధికారిక ఆధారంతో ప్రక్రియను పూర్తి చేయగలుగుతారు. దీంతో ఆన్‌లైన్ వెరిఫికేషన్‌లో ఎదురయ్యే అనవసరమైన అడ్డంకులు తగ్గుతాయి. అర్హత ఉన్న వ్యక్తి కేవలం ఒక నిర్దిష్ట పత్రం అందుబాటులో లేదన్న కారణంతో ఇబ్బంది పడే పరిస్థితి తగ్గుతుంది. ఈ మార్పుపై న్యాయవాది నేహా అమీన్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు ఉన్న డిజిటల్ అడ్డంకిని అధికారులు త్వరగా గుర్తించి పరిష్కరించడం సానుకూల పరిణామమని ఆమె అభిప్రాయపడ్డారు. SIR నోటీసు అందుకున్న తెలంగాణ ఓటర్లు తమకు అందుబాటులో ఉన్న పదకొండు ఎంపికల్లో సరైన పత్రాన్ని సిద్ధం చేసుకుని పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. వివరాలు సరైనవో పరిశీలించి ప్రక్రియను పూర్తిచేస్తే ఓటు హక్కు రక్షణకు ఇది ఉపయోగపడుతుంది.

# నేపాల్‌ను ముంచేసిన మహావిపత్తు



**మొదటిపేజీ తరువాయి**

శిథిలాలు రావడంతో భవనాలు కూలిపోయాయి. జలవిద్యుత్ కేంద్రాలు దెబ్బతిన్నాయి. కొందరు కార్మికులు సొరంగాల్లో చిక్కుకుపోయినట్లు అధికారులు గుర్తించారు. వారిని బయటకు తీసేందుకు భారీ యంత్రాలు, ప్రత్యేక పరికరాలు వినియోగిస్తున్నారు. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్ సహాయక చర్యలకు కూడా ఆటంకాలు ఎదురవుతున్నాయి. ప్రతి గంటా కీలకంగా మారింది. సహాయక చర్యల్లో నేపాల్ భద్రతా బలగాలతో పాటు వేలాది మంది సిబ్బంది పాల్గొంటున్నారు. మట్టితో నిండిపోయిన లోయలు, నదీ తీరాలు, ధ్వంసమైన సొరంగాల్లో గాలింపు కొనసాగుతోంది. కొన్ని ప్రాంతాలకు చేరుకోవడమే పెద్ద సవాలుగా మారింది. రహదారులు తెగిపోవడం, వంతెనలు కూలిపోవడం, నిరంతర వర్షాలు పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తున్నాయి. జలవిద్యుత్ ప్రాజెక్టులకు చెందిన వందలాది కార్మికుల ఆచూకీ కోసం ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. కొన్ని సొరంగాల్లో చిక్కుకున్న వారిని చేరుకునేందుకు ఆక్సిజన్ పైపులు, కెమెరాలు పంపిస్తున్నారు. భారత్, చైనా నుంచి ప్రత్యేక సహాయక బృందాలు, సాంకేతిక సహాయం అందుతోంది. ఇప్పటివరకు అనేక మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అయితే గల్లంతైన వారి సంఖ్య భారీగా ఉండటంతో కుటుంబాల్లో ఆందోళన తగ్గడం లేదు. శిథిలాల కింద ప్రాణాలతో ఉన్నవారిని గుర్తించేందుకు సాంకేతిక పరికరాలను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. వరదల్లో మృతి చెందిన వారి మృతదేహాల గుర్తింపు కూడా అధికారులకు పెద్ద సమస్యగా మారింది. కొన్ని మృతదేహాలు చాలా దూరం కొట్టుకుపోయాయి. మరికొన్ని రోజుల పాటు నీటిలో ఉండటంతో గుర్తించడం కష్టంగా మారింది. డీఎన్ఏ నమూనాల సేకరణ ద్వారా మృతులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ పనిలో సహకరించేందుకు భారత్ ఫోరెన్సిక్ బృందాన్ని కూడా పంపింది. బాధితులకు ఆహారం, తాగునీరు, మందులు, తాత్కాలిక ఆశ్రయం అందించేందుకు సహాయక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అత్యవసర నిధులను విడుదల చేసింది. అమెరికా కూడా మానవతా సహాయం ప్రకటించింది. పునర్నిర్మాణానికి భారీ ఖర్చు అవుతుందని నేపాల్ అంచనా వేస్తోంది. ధ్వంసమైన ఇళ్లు, రహదారులు, వంతెనలు, విద్యుత్ ప్రాజెక్టులను మళ్లీ నిర్మించేందుకు అంతర్జాతీయ సహకారం అవసరమని ప్రభుత్వం చెబుతోంది. ఇప్పటికే తీవ్ర నష్టం చూసిన నేపాల్‌కు మరో ప్రమాద హెచ్చరిక కూడా కలవరపెడుతోంది. కొన్ని ప్రాంతాల్లో నదీ నీటిమట్టం మళ్లీ పెరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. భోటెకోషి నదిలో పెరుగుతున్న ప్రవాహంపై ప్రత్యేక నిఘా పెట్టారు. పర్వత ప్రాంతాల్లో వాతావరణం ఎప్పుడు మారుతుందో చెప్పలేని పరిస్థితి ఉండటంతో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ విపత్తు కేవలం వరద కథ కాదు. ప్రకృతి శక్తి ముందు మనిషి నిర్మించిన వ్యవస్థలు ఎంత బలహీనంగా మారతాయో చూపించిన ఘోర ఉదాహరణ. ఒక్క క్షణంలో సాధారణ జీవితం పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు నేపాల్ ముందున్న అసలు టాస్క్ ప్రాణాలను కాపాడటం, గల్లంతైన వారిని గుర్తించడం, బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వడం, ధ్వంసమైన ప్రాంతాలను తిరిగి నిలబెట్టడం. ప్రపంచ దేశాల సహకారంతో ఈ మహావిపత్తు నుంచి బయటపడేందుకు నేపాల్ ప్రయత్నిస్తోంది.

# కిస్మత్‌పూర్‌లో నూతన వైద్య కేంద్రం ప్రారంభం

**న్యూరాలజీ, కిడ్నీ సంబంధిత వ్యాధులకు ఆధునిక వైద్య సేవలు**



**రాజేంద్రనగర్, విశాల భారతి :** బండ్లగూడ జాగీర్‌లోని కిస్మత్‌పూర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వీరబద్రాస్ గీత న్యూరాలజీ అండ్ కిడ్నీ సెంటర్ శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఎన్ఆర్ఆర్ స్క్వేర్‌లోని నాలుగో అంతస్తులో ఏర్పాటు చేసిన ఈ వైద్య కేంద్రాన్ని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ (ఏసీఎఫ్) జీహెచ్ఎంసీ 121, 122, 123 డివిజన్ల అధ్యక్షుడు పీసరి వినయ్‌రెడ్డి ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమానికి ఏసీఎఫ్ ఉపాధ్యక్షుడు నదీమ్, ప్రధాన కార్యదర్శి నరేందర్‌బాబు, కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, విజయ్ పద్మనాభం, శశిరెడ్డి, ప్రణీత్‌రెడ్డి, దినేష్‌రెడ్డి, కిషోర్, హేమశేఖర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యూరాలజీ వైద్య నిపుణురాలు డాక్టర్ జ్ఞాన గీత, మూత్ర సంబంధిత వ్యాధుల వైద్య నిపుణుడు డాక్టర్ ఎన్. భాస్కర్‌రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులను ఏసీఎఫ్ ప్రతినిధులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైద్యులు ఏసీఎఫ్ ప్రతినిధులు, కార్యక్రమానికి హాజరైన అతిథులను సన్మానించారు. ఈ సందర్భంగా పీసరి వినయ్‌రెడ్డి మాట్లాడుతూ న్యూరాలజీ, కిడ్నీ సంబంధిత సమస్యలకు ఒకే వేదికపై ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. 'రోగే ప్రధానం' అనే లక్ష్యంతో ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానం, అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల సేవలతో కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. నరాల సంబంధిత సమస్యలు, మూత్రపిండాలు, మూత్ర సంబంధిత వ్యాధులకు అవసరమైన పరీక్షలు, చికిత్సలు అందించడంతో పాటు అత్యవసర వైద్య సేవలు కూడా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ వైద్య కేంద్రం విగ్నాన్ జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల సమీపంలోని ఎన్ఆర్ఆర్ స్క్వేర్‌లో, కిస్మత్‌పూర్ రోడ్, బండ్లగూడ జాగీర్‌లో ఉంది.

# శిరీష మృతిపై నిజాలు నిగ్గు తేల్చాలి

- **ఆదివాసి కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**
- **అనుమానాస్పద మృతిపై లోతైన దర్యాప్తు అవసరం: మాజీ ఎమ్మెల్యే తాటి**



**ములకలపల్లి విశాల భారతి:** ములకలపల్లి మండలం చౌటుగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి యువతి శిరీష హైదరాబాద్ తుక్కుగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తూ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం పట్ల మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శిరీష మృతిపై కుటుంబ సభ్యులకు ఎలాంటి అనుమానాలు లేకుండా వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆమె మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని తాటి వెంకటేశ్వర్లు కోరారు. ఘటనకు ముందు, తర్వాత చోటుచేసుకున్న పరిణామాలను పరిశీలించి, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని అన్నారు. మృతికి అసలు కారణం ఏంటన్నది స్పష్టంగా తేల్చి, దర్యాప్తులో ఎవరైనా బాధ్యులుగా తేలితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగం కోసం స్వగ్రామానికి దూరంగా వెళ్లిన ఆదివాసి యువతి అనుమానాస్పదంగా మృతి చెందడం ఆందోళన కలిగించే విషయమన్నారు. మహిళలు పనిచేసే ప్రాంతాల్లో వారి భద్రతకు అవసరమైన రక్షణ చర్యలు ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సూచించారు. శిరీష కుటుంబం ప్రస్తుతం తీవ్ర విషాదంలో ఉందని, వారికి ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబ సభ్యులకు తగిన న్యాయం, సహాయం అందేలా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని తాటి వెంకటేశ్వర్లు కోరారు. శిరీష మృతికి సంబంధించిన ప్రతి అనుమానాన్ని నివృత్తి చేసి, కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు.

# నూతన దంపతులకు శుభాకాంక్షలు



**మునుగోడు విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి చిన్న కుమారుడు వినీత్‌రెడ్డి-లిపిరెడ్డిల వివాహం ఆదివారం శంషాబాద్‌లోని జీఎంఆర్ ఎరీనాలో వైభవంగా జరిగింది. వేడుకకు మునుగోడు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సురిగి నరసింహగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారగోని అంజయ్యగౌడ్,మేకల శ్రీనివాస్‌రెడ్డి,జిట్టగోని మల్లేష్,ఆంధ్రప్రభ జర్నలిస్ట్ మారినేని ప్రభాకర్ తదితరులు హాజరయ్యారు. నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

# గూడూరు గ్రామపంచాయతీలో కరెంట్ ఐ లేవల్ పోల్స్



**విశాలభారతి, గూడూరు:** ఆదివారం గూడూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో కరెంటు అంతరాయం కలగకుండా పెద్ద హై లెవెల్ పోల్స్ కరెంట్ డిపార్ట్మెంట్తో మాట్లాడి వేయించిన గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ వారితోపాటు గూడూరు ఉపసర్పంచ్ చంటి స్వామి. కరెంటు AE కుమార స్వామి కరెంట్ డిపార్ట్మెంట్ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.500 కోట్ల భూమి.. రూ.87 కోట్లకేనా?

- **అజామాబాద్ ఆయిల్‌ఫెడ్ భూమిపై వివాదం**
- **రూ.500 కోట్ల భూమిపై హరీశ్ రావు ఆరోపణలు**
- **రూ.87 కోట్లకే ప్రైవేట్ వ్యక్తికి అప్పగించే యత్నం**
- **15,984 గజాల భూమిపై హక్కుల వివాదం**
- **సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులపై ప్రశ్నలు**
- **నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే పోరాటం**



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ అజామాబాద్‌లో ఉన్న తెలంగాణ ఆయిల్‌ఫెడ్ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆరోపించారు. సుమారు మూడు ఎకరాల 23 గుంటల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలం విలువ బహిరంగ మార్కెట్లో దాదాపు రూ.500 కోట్లు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం కేవలం రూ.87 కోట్లకు ప్రైవేట్ వ్యక్తికి భూమి కట్టబెట్టేందుకు సిద్ధమవడం వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని విమర్శించారు. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసిన బహిరంగ లేఖలో పలు ప్రశ్నలు సంధించారు. ప్రజల ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వం రియల్ ఎస్టేట్ సంస్థలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఆయిల్‌ఫెడ్ సంస్థే రూ.87 కోట్లు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నా దానిని పక్కన పెట్టడం వెనుక కారణాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించాలన్నారు.హరీశ్ రావు లేఖ ప్రకారం, ఈ భూమికి దశాబ్దాల చరిత్ర ఉంది. 1954లో ఆయిల్ మిల్లు నిర్వహణ కోసం స్థలాన్ని ఒక ప్రైవేట్ సంస్థకు లీజుగా ఇచ్చారు. అయితే ఆ సంస్థ నిబంధనలు ఉల్లంఘించి అధిక అద్దెలకు సబ్‌లీజ్ చేసిందని ఆయన తెలిపారు. మొదటి ఏడాదిలోనే మిల్లు మూసివేసి లాభాలు పొందడంతో 1974లో ప్రభుత్వం లీజును రద్దు చేసింది. ప్రైవేట్ సంస్థ కోర్టులను ఆశ్రయించినా చివరకు సుప్రీంకోర్టులో కూడా అనుకూల తీర్పు రాలేదని హరీశ్ రావు పేర్కొన్నారు. 1987 తీర్పు ప్రకారం ఆ సంస్థకు 1,277 గజాలు మాత్రమే మిగిలాయని చెప్పారు. మిగిలిన 15,984 గజాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని 1991లో జీవో 93 ద్వారా ఆయిల్‌ఫెడ్‌కు అప్పగించిందని వివరించారు. అప్పటి నుంచి సంస్థ అక్కడ కార్యకలాపాలు కొనసాగిస్తోందని, ఆస్తిని ప్రభుత్వ ప్రయోజనాల కోసం వినియోగిస్తోందని తెలిపారు. భూమి స్వాధీనం, లీజు రద్దు, కోర్టు తీర్పుల పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రజలకు అందించాలని కూడా సూచించారు. ఈ అంశంపై సమగ్ర వివరాలు ఇవ్వాలన్నారు. రద్దైన లీజును తిరిగి చెల్లుబాటు చేయించే ప్రయత్నాలు జరిగాయని హరీశ్ రావు వివరించారు. 2003లో జీవో 366 ద్వారా పాత లీజును పునరుద్ధరించే ప్రయత్నం జరిగిందని, దానిపై ప్రభుత్వం 2015లో షోకాజ్ నోటీసు జారీ చేసిందని తెలిపారు. 2022లో హైకోర్టు కూడా ఆ నోటీసుపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాలని ఆదేశించిందని గుర్తుచేశారు. చట్టపరమైన రికార్డులు, న్యాయస్థానాల తీర్పులు ప్రభుత్వ సంస్థకు అనుకూలంగా ఉన్నాయని ఆయన వాదించారు. ప్రస్తుతం ఆయిల్‌ఫెడ్ ఆధీనంలోని 15,984 గజాల భూమిలో సంస్థకు కేవలం 1,800 గజాలు మాత్రమే ఇవ్వాలని, మిగిలిన స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తికి అప్పగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ మార్పు వెనుక ప్రభుత్వ పెద్దల ప్రయోజనాలు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. దశాబ్దాలుగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఆస్తిపై అకస్మాత్తుగా కొత్త నిర్ణయం ఎందుకు తీసుకున్నారో ప్రజలకు వివరించాలని కోరారు. ఈ విషయంలో పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై విచారణకు ఆదేశించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లపై 22ఏ నిబంధనల పేరుతో ఆంక్షలు పెడుతూ, మరోవైపు నగరంలోని ఖరీదైన ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరలకు అప్పగిస్తోందని హరీశ్ రావు విమర్శించారు. కోకాపేట, రాయదుర్గం, గచ్చిబౌలి ప్రాంతాల్లో కూడా ప్రభుత్వ భూముల విషయంలో ఇలాంటి విధానాలపై ప్రశ్నలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజా ఆస్తులను ఇష్టారాజ్యంగా విక్రయిస్తే భవిష్యత్తులో పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రజా అవసరాలకు స్థలాలు కొరత ఏర్పడుతుందని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ శక్తులకు అప్పగించకుండా కాపాడామని ఆయన చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. అజామాబాద్ భూమి విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని, నిర్ణయానికి సంబంధించిన పత్రాలు, విలువ నిర్ధారణ వివరాలు, లబ్ధిదారుల వివరాలు ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.



# పరుగుల పండగ



- హైదరాబాద్ మారథాన్ సూపర్‌హిట్
- 32 వేల మందితో రికార్డు.. జోరుగా 15వ ఎన్ఎమ్‌డిసి ఈవెంట్

**సైబరాబాద్ - విశాల భారతి**

రాజధాని హైదరాబాద్‌లో 15వ ఎన్ఎమ్‌డిసి మారథాన్2026 అంగరంగ వైభవంగా సాగింది. ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ ఆధ్వర్యంలో శని, ఆదివారాల్లో నిర్వహించిన ఈ పరుగులో రికార్డు స్థాయిలో 32 వేల మంది రన్నర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. 5కే, 10కే, హాఫ్, ఫుల్ మారథాన్లతో పాటు దివ్యాంగుల కోసం 'ఇన్‌క్లూజివ్ రన్' నిర్వహించారు. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఎన్ఎమ్‌డిసి డైరెక్టర్ కృష్ణకుమార్ ఠాకూర్, రేస్ డైరెక్టర్ రాజేష్ వెట్చా పరుగును ప్రారంభించారు. అంతర్జాతీయ ఎలైట్ విభాగంలో ఇథియోపియా రన్నర్లు ఎమానే సెయిఫు (మహిళలు), సెబోకా నెగుస్సే (పురుషులు) విజేతలుగా నిలవగా.. భారత్ తరపున నర్మిబెన్ ఠాకోర్, గోపీ తోనకల్ సత్తా చాటారు. ఈ సారి ఛత్తీస్‌గఢ్ గిరిజన యువతతో పాటు 300 మంది దివ్యాంగులు పాల్గొనడం విశేషం. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా రూ. 2 కోట్లకు పైగా నిధులు సమీకరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిచ్చినందుకు ప్రపంచ అథ్లెటిక్స్ సంస్థ నుంచి ఈ ఈవెంట్‌కు 'సిల్వర్ సస్టెయినబిలిటీ' గుర్తింపు లభించింది. మూడేళ్లలో మారథాన్‌ను పూర్తిగా కార్బన్ రహితంగా మారుస్తామని నిర్వాహకులు వెల్లడించారు.





## టిప్పర్ రాంగ్ యూటర్న్.. బైకర్ దుర్మరణం

**సైబరాబాద్ - విశాల భారతి**

వేగంగా వచ్చిన టిప్పర్ లారీ డ్రైవర్ చేసిన చిన్న పొరపాటు ఓ యువకుడి ప్రాణాలను బలిగొంది. ఆర్బర్ అంతర్జాతీయ పాఠశాల సమీపంలో శనివారం తెల్లవారుజామున చోటు చేసుకున్న ఈ విషాదకర సంఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు వెల్లడించిన కథనం ప్రకారం.. శనివారం తెల్లవారుజామున 1:15 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. హన్మకొండకు చెందిన వేముల రవిచంద్ర (25) తన ద్విచక్రవాహనం పై ప్రయాణిస్తుండగా, అదే మార్గంలో వెళ్తున్న పది టైర్ల టిప్పర్ లారీ డ్రైవర్ ఎలాంటి ముందస్తు ఇండికేషన్ ఇవ్వకుండా, తీవ్ర నిర్లక్ష్యంతో ఒక్కసారిగా కుడివైపు యూటర్న్ తీసుకున్నాడు. ఈ ఆకస్మిక పరిణామంతో వెనుక నుంచి వస్తున్న రవిచంద్ర టిప్పర్‌ను తప్పించే అవకాశం లేక దానికి బలంగా ఢీకొని లారీ టైర్ల కింద పడిపోయాడు. లారీ చక్రాలు శరీరంపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలపాలైన రవిచంద్ర అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమీపంలోనే ఉన్న జహీర్ హుస్సేన్ అనే ప్రత్యక్ష సాక్షి వెంటనే స్పందించి డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదం జరిగిన వెంటనే టిప్పర్ డ్రైవర్ వాహనాన్ని రోడ్డుపైనే వదిలేసి అక్కడ నుంచి పరారయ్యాడు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని, పరారీలో ఉన్న డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.


మృతుడు రవిచంద్ర (ఫైల్)



## మందుబాబులకు పోలీసుల షాక్

- డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 182 మంది లభ్యం
- సైబరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ డిసిపి జి.నరేందర్ వివరాల వెల్లడి
- మద్యం మత్తులో ప్రమాదాలు చేస్తే 10 ఏళ్ల జైలు శిక్ష పడుతుందని తీవ్ర హెచ్చరిక

**సైబరాబాద్ - విశాల భారతి**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో వారాంతంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భారీగా మందుబాబులు పట్టుబడ్డారని ట్రాఫిక్ అడిషనల్ డిసిపి జి.నరేందర్ తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ఈ ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 182 మంది వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడుపుతూ దొరికిపోయినట్లు ఆయన వివరించారు. పట్టుబడిన వారిలో అత్యధికంగా 154 మంది ద్విచక్ర వాహనదారులు కాగా, 20 మంది ఫోర్ వీలర్స్, ఏడుగురు త్రీ వీలర్స్, ఒకరు భారీ వాహనం నడుపుతూ పట్టుబడ్డారని పేర్కొన్నారు.పట్టుబడిన వాహనదారుల రక్తంలో ఆల్కహాల్ మోతాదు (బీఏసీ) పరిశీలించగా, 149 మందికి 36 నుంచి 200 ఎంజీ, 25 మందికి 201 నుంచి 300 ఎంజీ, ఎనిమిది మందికి అత్యంత ప్రమాదకరమైన రీతిలో 301 నుంచి 550 ఎంజీ వరకు నమోదైందని ఏడీసీపీ నరేందర్ తెలిపారు. నిందితులందరినీ గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నట్లు వెల్లడించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదాలకు కారణమైతే వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) 2023లోని సెక్షన్ 105 (హత్య నేరం కానటువంటి సదోష సమర్థనీయమైన నరహత్య) ప్రకారం కేసు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ నేరానికి గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇక గత వారంలో (ఆగస్టు 24 నుంచి 29 వరకు) కోర్టులో డిస్పోజ్ చేసిన 308 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఏడుగురికి జరిమానాతో పాటు సామాజిక సేవ శిక్ష, 301 మందికి కేవలం జరిమానా పడినట్లు అడిషనల్ డిసిపి జి.నరేందర్ వెల్లడించారు.

## శిల్పారామంలో కన్నులపండువగా నృత్య నీరాజనం


- ఆకట్టుకున్న భరతనాట్యం, కూచిపూడి ప్రదర్శనలు
- ముగ్ధులైన కళాభిమానులు

**సైబరాబాద్ - విశాల భారతి**



మాదాపూర్‌లోని శిల్పారామం ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు కళాభిమానులను విశేషంగా అలరించాయి. సాంప్రదాయ నృత్య రీతులతో కళాకారులు చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులు, సందర్శకులను కట్టిపడేసాయి.మొదటగా శృతి స్వర్ణకార్, వేదప్రియ బృందం సమర్పించిన భరతనాట్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది.కళాకారులు జతిస్వరం, అష్టకం, కీర్తన, తిల్లాన వంటి సాంప్రదాయ అంశాలను తమ అభినయం, పాదఘట్టనలతో అద్భుతంగా ఆవిష్కరించి చప్పట్లు అందుకున్నారు. అనంతరం పంచమవేద నాట్య నిలయం గురువు కనకదుర్గ శిష్యబృందం సమర్పించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు వేదికపై ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాకారులు శారదవల్లి, అభిజ్ఞ, పర్ణిక, తేజస్విని, దీత్య, అపేక్ష, కృతికల బృందం 'ఝమ్ ఝమ్ తనన', 'బ్రహ్మాంజలి', 'శివ పంచాక్షరి', 'అదిగో అల్లదిగో', 'రుక్మిణి ప్రవేశం'తో పాటు 'బాలగోపాల తరంగం' నృత్య రూపకాలను అత్యంత రమణీయంగా ప్రదర్శించి ప్రేక్షకులను ముగ్ధులను చేశారు.

## సీఎంసీ పరిధిలో 19 అక్రమ నిర్మాణాల కూల్చివేత



అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తున్న సిఎంసి టౌన్ ప్లానింగ్ సిబ్బంది

**సైబరాబాద్ - విశాల భారతి**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అనధికార నిర్మాణాలపై అధికారులు శనివారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో మొత్తం 26 అక్రమ నిర్మాణాలను గుర్తించిన సీఎంసీ బృందాలు, అందులో 19 నిర్మాణాలను నేలమట్టం చేశాయి. మరో 12 నిర్మాణాలకు నోటీసులు జారీ చేశాయి.కూల్చివేతల్లో అత్యధికంగా శేరిలింగంపల్లి జోన్‌లో 9, కుత్బుల్లాపూర్ జోన్‌లో 6, కూకట్‌పల్లి జోన్‌లో 4 నిర్మాణాలు ఉన్నాయి. గుర్తించిన మిగిలిన 7 నిర్మాణాలపై నిబంధనల ప్రకారం త్వరలోనే తదుపరి చర్యలు చేపడతామని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. భవన నిర్మాణ నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని అధికారులు స్పష్టం చేశారు.

## మాదాపూర్ ఫ్లైఓవర్ కింద గుర్తుతెలియని వ్యక్తి మృతి

**సైబరాబాద్ - విశాల భారతి**

మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టాటా షోరూం ఎదురుగా ఉన్న ఫ్లైఓవర్ కింద ఓ గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందినట్లు మాదాపూర్ పోలీసులు ఆదివారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... స్థానిక ఫ్లైఓవర్ కింద తీవ్ర అనారోగ్యంతో పడి ఉన్న ఓ వ్యక్తి మరణించినట్లు సమాచారం అందడంతో పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి వయస్సు సుమారు 40 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉంటుందని, అతడు స్థానికంగా భిక్షాటన చేస్తూ జీవనం సాగించేవాడని భావిస్తున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు తదుపరి చర్యలు చేపట్టారు. ఈ వ్యక్తికి సంబంధించిన వివరాలు, బంధువుల ఆచూకీ తెలిసినవారు వెంటనే మాదాపూర్ పోలీస్ స్టేషన్‌ను కానీ లేదా ఎస్‌హెచ్‌ఓ కే.వి. సుబ్బారావును ఫోన్ నంబర్ 8712663109 లో సంప్రదించి సమాచారం అందించాలని కోరారు.

## జీడిమెట్లలో 11.36 కిలోల గంజాయ్ స్వాధీనం

### ఇద్దరు నిందితుల అరెస్ట్

**సైబరాబాద్ - విశాల భారతి**

నగరంలో అక్రమంగా గంజాయి తరలిస్తూ విక్రయించేందుకు యత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులను జీడిమెట్లా పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించిన దాడిలో వారి వద్ద నుంచి 11.365 కిలోల గంజాయితో పాటు రెండు మొబైల్ ఫోన్లు, రవాణాకు ఉపయోగించిన సంచులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం... విశాఖపట్నం జిల్లా మాడుగుల ప్రాంతానికి చెందిన బొంపార రమణ (ఎ3) వద్ద మారేడుబుడి రాజు (ఎ1) గంజాయిని కొనుగోలు చేశాడు. అనంతరం దానిని నగరానికి తరలించి సిరాపు హేమ (ఎ2) అనే మహిళకు అందజేసి విక్రయించేందుకు సిద్ధమయ్యాడు. కుత్బుల్లాపూర్ హెచ్ఎంటీ జంగిల్ సమీపంలోని పాత ప్రభుత్వ కళాశాల వద్ద గంజాయిని మార్చేందుకు యత్నిస్తుండగా జీడిమెట్లా పోలీసులు దాడి చేసి ఎ1, ఎ2 లను రంగాలు సహా పట్టుకున్నారు.ఐదు బండిళ్లలో ప్యాక్ చేసిన 11.365 కిలోల గంజాయిని సీజ్ చేసిన పోలీసులు నిందితులపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ సెక్షన్ 20(బి)(ii)(బి) కింద క్రైమ్ నంబర్ 814/2026 తో కేసు నమోదు చేశారు. అరెస్టు చేసిన నిందితులను కోర్టులో హాజరుపరచగా, పరారీలో ఉన్న ప్రధాన సరఫరాదారు ఎ3 బొంపార రమణ కోసం సైబరాబాద్ జీడిమెట్లా పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు వేగవంతం చేశారు.



## 2028లో తెలంగాణ రక్షణ సేన విజయం ఖాయం

- కవితక్క నాయకత్వంలోనే సామాజిక న్యాయం సాధ్యం
- వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్

**శేరిలింగంపల్లి - విశాల భారతి**

రాబోయే 2028 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేన విజయం ఖాయమని, పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలంగాణకు తొలి మహిళా ముఖ్యమంత్రి కావడం తథ్యమని శేరిలింగంపల్లి ఇన్‌ఛార్జ్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ చేపట్టిన 'జెండా పండుగ'లో భాగంగా 241 మక్తా మహబూబ్‌పేట్ డివిజన్ చౌరస్తాలో డివిజన్ అధ్యక్షుడు గుండె దయానంద్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో వాసిలి ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన మాట్లాడారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే 'పాంచజన్యం' పేరుతో సామాజిక న్యాయ పథకాలను ఇంటింటికీ అందిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు లావణ్య, షేక్ అస్లాం, సందీప్, కుమార్ కూర్మ, విష్ణుచారి, మురుగేశన్, ప్రభు ముదిరాజ్, లక్ష్మి పాల్గొన్నారు.



## రాజకీయ స్వలాభం కోసమే గాంధీ నాటకాలు


కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల వేదికపై బిఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ (ఫైల్)

- మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి
- పీఏసీ పదవిని కాపాడుకునేందుకే ద్వంద్వ వైఖరి అని తీవ్ర ఆగ్రహం


**సైబరాబాద్ - విశాల భారతి**


మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి

ఒకవైపు బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నానని బహిరంగ ప్రకటనలు చేస్తూ, మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధికారిక అంతర్గత సమావేశాలలో వేదికలు పంచుకోవడం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ దిగజారుడు రాజకీయాలకు అద్దం పడుతోందని బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి మండిపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మియాపూర్ లో కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు శిక్షణ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఫొటోలతో కూడిన వేదికపై ఎమ్మెల్యే గాంధీ పాల్గొనడాన్ని ఆమె తీవ్రంగా నిరసించారు.ప్రతిపక్షాలకు దక్కాల్సిన శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) ఛైర్మన్ పదవిని బిఆర్ఎస్ సభ్యుడి హోదాలో అనుభవిస్తూ, కాంగ్రెస్ ఇచ్చే ప్రతి నిర్ణయానికి మద్దతు తెలపడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ధ్వజమెత్తారు. స్వార్థ రాజకీయాల కోసం శేరిలింగంపల్లి ప్రజలను మోసం చేస్తున్నారని, బిఆర్ఎస్ గుర్తుపై గెలిచి కాంగ్రెస్‌కు గులాంగిరీ చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా తన అసలు స్వరూపాన్ని బయటపెట్టి, కాంగ్రెస్ లో చేరినట్లు అధికారికంగా ఒప్పుకొని పీఏసీ ఛైర్మన్ పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఈ అవకాశవాద తీరును గమనిస్తున్నారని, త్వరలోనే సరైన సమయాల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## డబల్ బెడ్ రూమ్ కై ఎదురుచూపు

- నిలువ నీడ లేక అద్దె ఇంట్లో ఇక్కట్లు .. బక్క పలచని బతుకు కూలి నాలి తనువు
- పేదింటి కన్నీటి ఘోష డబల్ బెడ్ రూమ్ కై కంట శ్వాస
- ఎమ్మెల్యే జర జుడమని కర్రీ ముత్యం మొర



**భద్రాచలం: విశాల భారతి;** భద్రాచలం పట్టణం రాజుపేట కాలనీ భూదేవి నగర్ లో నివాసం ఉంటున్న కర్రిముత్యం కూలి నాని పనులు చేసుకుని జీవనం సాగిస్తుంది. రేక్కాడితే గాని డొక్కాడని నిరుపేదరాలు. అద్దె ఇళ్లల్లో తలదాచుకుంటున్న పరిస్థితి కనిపిస్తుంది. కూలీ నాలి కొంగి కాలం కరువు చూసిన ఓ నిరుపేద రాలి దీన గాథ కర్రీ ముత్యం తన రెక్కల ఆస్తి కూలి చేస్తేనే ఐదేళ్లు నోట్లోకి వెళ్లే పరిస్థితి ఒకపక్క తినడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో అద్దె ఇల్లు మరో పక్క పక్కలో బల్లెంల నిత్యం పొడుస్తుంది. కూలి చేసుకొని తెచ్చుకున్న డబ్బులు అద్దెలకు తినడానికి సరిపోయే పరిస్థితి కనిపించట్లేదు మరోపక్క ఆరోగ్యానికి డబ్బులు లేక సతమతమవుతున్న జీవితం ప్రభుత్వమే ఇటువంటి నిరుపేద కుటుంబాలను నేరుగా ఆదుకోవాలి వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు స్వయంగా అధికారులు ఇంటికొచ్చి భౌతిక పరిస్థితులను తెలుసుకొని ఆర్థిక సహకారం పనుల కల్పన అనేక పథకాలు వీళ్ళకి వర్తించేలా చర్యలు చేపట్టి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచాలి కానీ ప్రభుత్వం కానీ స్థానిక అధికారులు కానీ ఎమ్మెల్యే గాని ఇటువంటి నిరుపేదలను నేరుగా వచ్చి పరామర్శించి వారి భౌతిక పరిస్థితులు తెలుసుకునే దాంట్లో పూర్తిగా విఫలం అయ్యారనేది తేటతెల్లమవుతుంది. డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తే నిరుపేదలు కలోగంజో తాగి వారి ఇంట్లో వాళ్లు జీవనం సాగించే పరిస్థితి ఉంటుంది. కర్రిముత్యం అనే నిరుపేద రాళ్ళకి ప్రభుత్వం అన్ని విధాల సహకరించాలని అలాగే మొదటిగా డబల్ బెడ్ రూమ్ ఇచ్చి వారి అద్దె ఇంట్లో ఉన్న పరిస్థితులు మెరుగుపరచాలని ఆమె కోరుకుంటుంది. తక్షణమే ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఆమెకు డబల్ బెడ్రూం ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సాగు తాగు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

- **వ్యవసాయాన్ని కాపాడాలి: సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్**
- **రెండో రోజు కొనసాగిన సీపీఎం పాదయాత్రకు మేడ్చల్ నాయకుల ఘన స్వాగతం**

**మేడిపల్లి విశాల భారతి**



యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడి దశాబ్ద కాలం పూర్తవుతున్నా సాగు, తాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులకు తక్షణమే నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం స్పష్టమైన గడువు ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అసంపూర్తి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలనే డిమాండ్‌తో సీపీఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ చేపట్టిన పాదయాత్ర రెండో రోజు ఘట్కేసర్, మేడిపల్లి మీదుగా ఉప్పల్‌కు చేరుకుంది. బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో జహంగీర్ మాట్లాడారు.వ్యవసాయాధారిత యాదాద్రి భువనగిరి జిల్లాలో సాగునీటి వసతులు లేక లక్షలాది మంది చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బునాదిగాని, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాల్వల పనులకు నిధులు కేటాయించకపోవడంతో అవి మధ్యలోనే నిలిచిపోయాయని తెలిపారు. బస్వాపూర్, గంధమల్ల, చర్లగూడెం వంటి బహుళార్థసాధక ప్రాజెక్టులు నిధుల కొరతతో పెండింగ్‌లో ఉండటం వల్ల జిల్లాకు సాగు, తాగునీటి సమస్యలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నవాబుపేట రిజర్వాయర్ నుంచి గుండాల మండలానికి, అశ్వరాయిపల్లి నుంచి ఆలేరు ప్రాంతానికి నీరందించేందుకు నిర్మించిన కాల్వల్లో 15 ఏళ్లకు పైగా నీరు ప్రవహించక గడ్డి మొలిచి శిథిలావస్థకు చేరాయని అన్నారు. నారాయణపురం, చౌటుప్పల్ ప్రాంతాలకు కీలకమైన రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఎందుకు ముందుకు సాగడం లేదో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆసిఫ్‌నగర్, బృందావనం కాల్వలను పునరుద్ధరించాలని కోరారు.

**మూసి ప్రక్షాళనకు గోదావరి జలాలే పరిష్కారం**

మూసి సుందరీకరణ పేరుతో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు కార్పొరేట్ లాభాలకే పరిమితమవుతున్నాయా అన్న అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని జహంగీర్ అన్నారు. భువనగిరి ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని విషపూరిత మూసి నీరు ప్రభావితం చేస్తోందని వారికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మూసి పరివాహక ప్రాంతానికి గోదావరి జలాలు అందించడం ద్వారానే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని పేర్కొన్నారు. మూసి ప్రక్షాళనతో పాటు గోదావరి జలాల అనుసంధానానికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లాలోని షామీర్‌పేట్ చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసి, అక్కడి నుంచి యాదాద్రి భువనగిరి ప్రాంతానికి గోదావరి జలాలు అందించే ప్రతిపాదనను అమలు చేయాలని కోరారు. పాదయాత్రకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ, ఘట్కేసర్ మండల కమిటీ, మేడిపల్లి మండల కమిటీ నాయకులు ఘన స్వాగతం పలికారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి వేలాది మంది రైతులు పాదయాత్రకు సంఘీభావంగా తరలివస్తారని జహంగీర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ,డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అవనగంటి వెంకటేష్,సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేశ్, వనం ఉపేందర్ లు పాల్గొన్నారు. పాదయాత్ర బృందానికి స్వాగతం పలికిన వారిలో సీపీఎం మేడ్చల్ జిల్లా నాయకులు చింతల యాదయ్య,ఘటకేసర్ నాయకురాలు సబితా, మేడిపల్లి మండల కార్యదర్శి ఎన్.సృజన,కర్రె జంగయ్య, కుమార్, అంజయ్య గౌడ్, పాపయ్య, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## యానంపల్లి శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

- **ఒకరి మృతి, ఆరుగురికి తీవ్ర గాయాలు.. మూడు బైక్‌లు ఒకదానికొకటి ఢీ**
- **ప్రమాదానికి రోడ్డుపై ఉన్న గుంతలే కారణం**
- **క్రషర్ యజమానులు తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టాలి**



**నిజామాబాద్ జిల్లా విశాలభారతి:** డిచ్‌పల్లి మండల పరిధిలోని యానంపల్లి గ్రామ శివారులో ఆదివారం మధ్యాహ్నం సుమారు 12 గంటల ప్రాంతంలో దారుణ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మూడు ద్విచక్ర వాహనాలు (బైక్‌లు) ఒకదానికొకటి ప్రమాదశాత్తు ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు మరియు పోలీసుల కథనం ప్రకారం.. యానంపల్లి గ్రామానికి చెందిన జయ నవీన్ తన కుటుంబంతో కలిసి బైక్‌పై డిచ్‌పల్లి వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో రామడుగు గ్రామానికి చెందిన మరొక వ్యక్తి తన కుటుంబంతో కలిసి అదే మార్గంలో డిచ్‌పల్లి వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో మెంట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ప్రయాణిస్తున్న బైక్‌తో సహా ఈ మూడు వాహనాలు యానంపల్లి శివారులో ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. ఈ భయానక ప్రమాదంలో మెంట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మిగతా రెండు బైక్‌లపై ఉన్న ప్రయాణికుల్లో: యానంపల్లి కుటుంబం: జయ నవీన్, ఆయన భార్య మరియు కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి. రామడుగు కుటుంబం: ఈ బైక్‌పై ఉన్న ముగ్గురికి కూడా తీవ్ర రక్తగాయాలయ్యాయి. ప్రభుత్వాసుపత్రికి తరలింపు – పంచనామా: ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. తీవ్రంగా గాయపడిన ఆరుగురిని తక్షణ చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న డిచ్‌పల్లి ఎస్ ఐ మహమ్మద్ ఆరిఫ్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహానికి ఘటనా స్థలంలో పంచనామా నిర్వహించిన అనంతరం పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**నిజామాబాద్ జిల్లా విశాల భారతి;** నిజామాబాద్ జిల్లా రెండో డివిజన్ మాణిక్ బండారు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం) నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ డిసిసి జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరిగింది" ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న,, జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధ్యక్షులు గంగాధర్ గౌడ్! మాక్లూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దయాకర్ రావు,, మాక్లూర్ మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు,, మాక్లూర్ మండల సొసైటీ అధ్యక్షులు అశోక్, రెండవ డివిజన్ వాడ్ ఆఫీసర్ జయ వీర్ సారు,, మాణిక్ బండార్ మాజీ విలేజ్ అధ్యక్షులు టి.ఎన్.రెడ్డి,, మరియు మాణిక్ బండారు విలేజ్ అధ్యక్షులు టి లక్ష్మణ్,,, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పి లక్ష రెడ్డి, గుండ్ల స్వామి, బి రవి, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ వారు గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ప్రజా నేతగా నిరూపించుకున్న మాజీ ఎమ్మెల్యే



**చౌటుప్పల్,విశాలభారతి:** ప్రజల ఇబ్బందిని చూసి స్పందించడమే నిజమైన నాయకుడి లక్షణం. దాన్ని నిజం చేస్తూ మునుగోడు మాజీ ఎమ్మెల్యే శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు. ధర్మోజిగూడెం స్టేజి నుంచి సర్వీస్ రోడ్డు వరకు ఇరువైపులా వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదే మార్గంలో వెళ్తున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఈ పరిస్థితిని గమనించారు. వెంటనే తన కారు దిగి, నేరుగా రోడ్డుపైకి వెళ్లి ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు ముందుకు వచ్చారు. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తూ వాహనాలను క్రమబద్ధీకరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వెంటనే ట్రాఫిక్ ను క్లియర్ చేయాలని అక్కడున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సూచించారు. హోదా చూడకుండా, ప్రోటోకాల్ పట్టించుకోకుండా సామాన్యుడిలా రోడ్డుపైకి దిగి సమస్యను పరిష్కరించిన ఆయన తీరుపై స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కోసం పరితపించే నాయకుడు అంటే ఇలాగే ఉండాలని అభినందనలు తెలుపుతున్నారు.

## బేతోలులో ఘనంగా రాజేష్ ఫోటోగ్రాఫ్ ఆన్‌లైన్ సెంటర్ ప్రారంభం



**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి):** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బేతోలు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాజేష్ ఫోటోగ్రాఫ్ ఆన్‌లైన్ సెంటర్‌ను ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలకు ఫోటోగ్రఫీతో పాటు వివిధ రకాల ఆన్‌లైన్ సేవలను స్థానికంగానే అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షేక్ యూసఫ్, షేక్ ఖాదర్ బాబా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమైన ఫోటోగ్రఫీ, ఆన్‌లైన్ సేవలు ఒకేచోట అందుబాటులోకి రావడం అభినందనీయమని అన్నారు. చిన్న చిన్న అవసరాల కోసం ప్రజలు పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గుతాయని, స్థానికంగానే మెరుగైన సేవలు పొందే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలకు ఆధునిక సాంకేతిక సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన రాజేష్ ఫోటోగ్రాఫ్ ఆన్‌లైన్ సెంటర్ విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు. ప్రజలు ఈ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గద్దపాటి సంతోష్, ఏడబోయిన భుజంగం, అనపర్తి మదన్, సిరికొండ కృష్ణ, షేక్ జావిద్, షేక్ జిలాని, కర్ణాకర్, ఆదిముల్లా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సింగరాజుపల్లిలో బోనాల పండుగ






**దేవరుప్పుల, విశాల భారతి;** దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పోచమ్మ, మారెమ్మ, బీరప్ప దేవతలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కొలువులకు నోటిఫికేషన్

- **మహిళ అభ్యర్థులకు ఉద్యోగ అవకాశం .. జిల్లా సంక్షేమ అధికారి శాంతి**



**విశాల భారతి ఇబ్రహీంపట్నం;** రంగారెడ్డి జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో జిల్లాలో ఖాళీగా ఉన్న 125 అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి మహిళా అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి శాంతి శ్రీ తెలిపారు.జిల్లాలో ఆమనగల్‌లో 31, చేవెళ్లలో 29, హయత్‌నగర్‌లో 3, ఇబ్రహీంపట్నంలో 21, మహేశ్వరంలో 10, శేరిలింగంపల్లిలో 5, షాద్‌నగర్‌లో 26 అంగన్వాడీ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మొత్తం 125 పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 10వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హతలు, నియమ నిబంధనలు, ఇతర వివరాలను https://www.wdcw.tg.nic.in వెబ్‌సైట్లో పరిశీలించుకోవాలని సూచించారు.అభ్యర్థులు వెబ్‌సైట్ ద్వారా మాత్రమే దరఖాస్తు సమర్పించాలని శాంతి శ్రీ తెలిపారు.

## హైడ్రాకు మద్దతుగా మణికొండలో భారీ ర్యాలీ




- **ప్రజా ఆస్తుల పరిరక్షణకు సంఘీభావం.. 'వాక్ విత్ హైడ్రా'కు విశేష స్పందన**

**రాజేంద్రనగర్, విశాల భారతి :**

ప్రజా ఆస్తులు, చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, స్మశాన వాటికలను ఆక్రమణల నుంచి రక్షిస్తూ ప్రజా ప్రయోజనాల కోసం పనిచేస్తున్న హైడ్రాకు మద్దతుగా మణికొండలో భారీ ర్యాలీ నిర్వహించారు. 'హైడ్రాతో కలిసి నడుద్దాం-హైడ్రాకు మా మద్దతు' అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు, మహిళలు, యువత, వృద్ధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మణికొండ మర్రిచెట్టు వద్ద ప్రారంభమైన ర్యాలీ పంచవటి కాలనీ మీదుగా హుడా కాలనీ వరకు కొనసాగింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర మీడియా, సమాచార సమన్వయకర్త వాసిరెడ్డి నరేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి నరేష్, సీనియర్ పాత్రికేయులు తిప్పరాజు రమేష్‌బాబు, తానాషా నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దామరాజు సీతారాందాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్తులు, ప్రజల సంపద, చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, స్మశాన వాటికలను ఆక్రమణల నుంచి విముక్తి చేసి ప్రజా ప్రయోజనాల కోసం పరిరక్షించేందుకు హైడ్రా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రజా ఆస్తుల సంరక్షణే లక్ష్యంగా ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా, అవినీతికి తావులేకుండా, పారదర్శకంగా పనిచేస్తున్న హైడ్రా సేవలు ప్రశంసనీయమని అన్నారు. హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ నేతృత్వంలో చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, స్మశాన వాటికల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ప్రజా ఆస్తులను ఆక్రమించి యథేచ్ఛగా వ్యవహరించే వారికి హైడ్రా చర్యలు హెచ్చరికగా మారాయని పేర్కొన్నారు. ఆక్రమణలకు గురైన ప్రజా స్థలాలను తిరిగి పరిరక్షించడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ప్రకృతి వనరుల పరిరక్షణతోనే భవిష్యత్ తరాలకు భద్రత చెరువులు, కుంటలు, నాలాలు కేవలం నీటి వనరులు మాత్రమే కాదని, నగర పర్యావరణ వ్యవస్థలో అవి కీలక పాత్ర పోషిస్తాయని నాయకులు తెలిపారు. వీటిని పరిరక్షించడం ద్వారా వర్షాకాలంలో వరద ముప్పును తగ్గించడంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. అభివృద్ధి అవసరమే అయినప్పటికీ ప్రజా ఆస్తులను, ప్రకృతి వనరులను నాశనం చేస్తూ చేపట్టే అభివృద్ధి వల్ల ప్రజలకు ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. ప్రజా ఆస్తులు ప్రజలకే చెందాలని, వాటి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాలనీల ప్రతినిధులు ర్యాలీలో హుడా కాలనీ అధ్యక్షులు దాస్, వెంకటేశ్వరరావు, అల్కాపురి టౌన్‌షిప్‌కు చెందిన రవి, ప్రజా సేవా సమితి సలహాదారు, సీనియర్ పాత్రికేయులు తిప్పరాజు రమేష్‌బాబు, అధ్యక్షుడు రాజేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్య సీతారామరాజు, సేవా కార్యకర్తలు మొహమ్మద్ ఇక్బాల్, శివశంకర్‌రావు, హుస్సేన్, ఎంఆర్‌పీఎస్ నాయకుడు కుమ్మరి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు ఇందిర, సావిత్రి, ప్రభావతి, మాజీ ఎంపీటీసీ రాజు, చిత్రపురి కాలనీకి చెందిన రాము తదితరులు పాల్గొన్నారు. పంచవటి కాలనీ, శివాజీనగర్, ఉద్యోగుల కాలనీ, షిరిడీ సాయినగర్, హనుమాన్‌నగర్, శివపురి కాలనీ, చైతన్య కాలనీ, భాగ్యలక్ష్మి కాలనీ, శ్రీనివాస కాలనీ, శ్రీలక్ష్మినగర్ తదితర ప్రాంతాల నుంచి సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత, వృద్ధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా ఆస్తుల పరిరక్షణ, చెరువులు, కుంటలు, నాలాల సంరక్షణ కోసం హైడ్రా చేపడుతున్న చర్యలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని పాల్గొన్న ప్రతినిధులు స్పష్టం చేశారు.

## ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్‌లో పోలీస్ అకాడమీ ట్రైనీల పరుగు

**260 మంది ట్రైనీ అధికారుల ఉత్సాహభరిత భాగస్వామ్యం**

**రాజేంద్రనగర్, విశాల భారతి :**

నెక్లెస్ రోడ్ నుంచి గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియం వరకు ఆదివారం నిర్వహించిన 15వ ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్-2026లో తెలంగాణ పోలీస్ అకాడమీకి చెందిన 260 మంది ట్రైనీ అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫిట్‌నెస్, క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, పట్టుదలను చాటుతూ హాఫ్ మారథాన్, 10కే రన్‌లలో పాల్గొన్నారు. అకాడమీలో శిక్షణ పొందుతున్న 112 మంది ప్రొబేషనరీ డిప్యూటీ సూపరింటెండెంట్స్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీలు), 148 మంది ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టర్లు కలిపి మొత్తం 260 మంది ట్రైనీ అధికారులు మారథాన్‌లో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ప్రముఖ రన్నింగ్ ఈవెంట్‌గా గుర్తింపు పొందిన ఈ మారథాన్‌లో 30 వేల మందికి పైగా పాల్గొని నగరాన్ని క్రీడా స్ఫూర్తితో నింపారు. తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిష్త్, ఐపీఎస్ మార్గదర్శకత్వంలో ట్రైనీ అధికారులను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేశారు. శిక్షణలో ఇండోర్ అంశాలతో పాటు ఔట్ డోర్ శిక్షణ, శారీరక దారుఢ్యం, క్రమశిక్షణకు అకాడమీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. మారథాన్‌లో ట్రైనీల భాగస్వామ్యాన్ని విజయవంతం చేయడంలో ఔట్ డోర్ విభాగం కీలకపాత్ర పోషించింది. అసిస్టెంట్ డైరెక్టర్ యార్లగడ్డ రాంబాబు ఆధ్వర్యంలో డీఎస్పీలు బి. కృష్ణ, తిరుపతి, జగదీష్, లైజనింగ్ అధికారులు, ఔట్ డోర్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు చైతన్య, ఫణి, అబ్దుల్ నహీర్, ప్రవీణ్ తదితరులు సమన్వయం చేశారు. మారథాన్ సందర్భంగా హైడ్రేషన్ పాయింట్లు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ఇతర ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించారు. వివిధ వర్గాలకు చెందిన వేలాది మంది ఒకే వేదికపై పరుగెత్తడం ద్వారా 'ఫిట్‌నెస్ ఫర్ ఆల్ – యూనిటీ త్రూ స్పోర్ట్స్' అనే సందేశాన్ని చాటారు. ట్రైనీ అధికారులు పాల్గొనడం ద్వారా 'ఫిట్ పోలీస్ – ఫిట్ సొసైటీ' భావనకు మరింత బలం చేకూరిందని అకాడమీ అధికారులు పేర్కొన్నారు.




## యాచారంలో వైభవంగా పోచమ్మ ముత్యాలమ్మ బోనాలు

- **అమ్మవార్లకు బోనం సమర్పించుకున్న భక్తులు వర్షా లు బాగా కురిసి రైతులు పంట సిరులతో మురువాలి**
- **యాచారం గ్రామ సర్పంచ్ మస్కు అనిత శరణం**



**విశాల భారతి ఇబ్రహీంపట్నం ;** యాచారం గ్రామంలో పోచమ్మ ముత్యాలమ్మ బోనాలు డప్పు దరువులు సన్నాయి వాయిద్యాలతో శివసత్తుల పూనకాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా యాచారం సర్పంచ్ మస్కు అనిత శరణం మాట్లాడుతూ పోచమ్మ ముత్యాలమ్మ అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో కొలుస్తూ బోనం సమర్పించడం తెలంగాణ సాంప్రదాయమని అన్నారు. ఈ బోనాల పండుగను భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. బోనాల పండుగ ఆధ్యాత్మిక విశ్వాసమే మాత్రమే కాదని, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ఐక్యత సోదరా భావానికి నిదర్శనం అని తెలిపారు. గ్రామంలో అమ్మవార్ల దీవెనలతో వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని, వ్యాపారస్తులు వ్యాపారంలో అభివృద్ధి చెందాలని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో దీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు గ్రామస్తులు, కుల పెద్దలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులుగా వెంకట్ బంజారా



**ముషీరాబాద్, విశాల భారతి:** గిరిజన విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులుగా వెంకట్ బంజారా నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విద్యార్థి సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు గణేష్ నాయక్ వెంకట్ బంజారా కు నియామక పత్రాన్ని అందజేశారు. అలానే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులుగా గణేష్ నాయక్ ను నియమించారు. అనంతరం వారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర సెలవు దినంగా ప్రకటించి 100 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తండాలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి తండా డెవలప్మెంట్ కింద ఒక్కొక్క తండాకు ఐదు కోట్ల కేటాయించాలని కోరారు. ఎస్టి, ఎస్సి, బీసీ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలో నాణ్యమైన ఆహారంతో పాటు కాస్మటిక్ చార్జీలను పెంచాలని, గ్రేటర్ హైదరాబాద్ కేంద్రంగా ఒక గిరిజన యూనివర్సిటీ ని ఏర్పాటు చేసి సేవాలాల్ మహారాజ్ యూనివర్సిటీ గా పేరు పెట్టాలని కోరారు. త్వరలో జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో కాంగ్రెస్ ఒకటి,బిఆర్ఎస్ పార్టీ ఒకటి స్థానాలను లంబాడి ఉద్యమకారుల కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకుల తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాల్వంచ బాలుడి అద్భుత ప్రతిభ

- **అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో అబ్దుల్ నుమాన్‌కు రెండు స్వర్ణ పతకాలు**
- **ఉత్తమ ప్రదర్శనకు ప్రత్యేక పురస్కారం**



**పాల్వంచ విశాల భారతి, ఆగస్టు 30:** హైదరాబాద్‌లోని కాటేదాన్ క్రీడా సముదాయంలో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ ఓపెన్ స్పోర్ట్స్ ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్, కుంగ్‌ఫూ, కరాటే, తైక్వాండో పోటీలు-2026లో పాల్వంచకు చెందిన బాల క్రీడాకారుడు అబ్దుల్ నుమాన్ అద్భుత ప్రతిభ కనబరిచి రెండు స్వర్ణ పతకాలను సాధించాడు. పాల్వంచలోని నవోదయ కరాటే సంస్థకు చెందిన అబ్దుల్ నుమాన్ మాస్టర్ రాంబాబు వద్ద శిక్షణ పొందుతున్నాడు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో కటా, ఆయుధ కటా విభాగాల్లో పాల్గొన్న నుమాన్ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి రెండు స్వర్ణ పతకాలను తన ఖాతాలో వేసుకున్నాడు. అంతేకాకుండా పోటీల్లో నుమాన్ కనబరిచిన విశేష ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు ఉత్తమ ప్రదర్శన పురస్కారంను కూడా అందజేశారు. చిన్న వయసులోనే అంతర్జాతీయ వేదికపై రెండు స్వర్ణ పతకాలు సాధించడంతో పాటు ఉత్తమ ప్రదర్శన పురస్కారం అందుకోవడం పట్ల మాస్టర్ రాంబాబు, నుమాన్ తల్లిదండ్రులు, నవోదయ కరాటే సంస్థ సభ్యులు, పాల్వంచ క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో నుమాన్ మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని, పాల్వంచతో పాటు తెలంగాణ రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

**అబ్దుల్ నుమాన్ సాధించిన విజయాలు:**
కటా విభాగం – స్వర్ణ పతకం
ఆయుధ కటా విభాగం – స్వర్ణ పతకం
ఉత్తమ ప్రదర్శన పురస్కారం
**శిక్షణ:** మాస్టర్ రాంబాబు
నవోదయ కరాటే సంస్థ, పాల్వంచ

## షేక్ మౌలానా అంత్యక్రియలు ప్రశాంతం

**మౌలానాకు కన్నీటి వీడ్కోలు**

**బూర్గంపాడు / విశాల భారతి:** బూర్గంపాడు మండల పరిధిలోని జింకల గూడెం వద్ద ఇటువలె కారు ఢీ కొట్టిన ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన షేక్ మౌలానా అంత్యక్రియలు ఆదివారం మధ్యాహ్నం ప్రశాంతంగా జరిగాయి. మౌలానా మృతదేహాన్ని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు సందర్శించి నివాళులర్పించారు. మౌలానా మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. అంత్యక్రియలకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై మౌలానాకు కన్నీటి వీడ్కోలు పలికారు. పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. పోలీసుల బందోబస్తు మధ్య అంత్యక్రియలు ప్రశాంతంగా ముగిశాయి. స్థానిక ఎస్సై మేడ ప్రసాద్ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా బందోబస్తు ఏర్పాటు చేయడంతో పోలీస్ సిబ్బందిని పలువురు ఈ సందర్భంగా అభినందించారు. అంత్యక్రియలు ముగిసినప్పటికీ ఇంకా పోలీస్ బందోబస్తు కొనసాగుతూనే ఉంది.

# పాల్వంచలో ఘనంగా జిల్లా స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలు



**పాల్వంచ విశాల భారతి:** పాల్వంచ యూనిటీ గోల్డ్ జిమ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలు పాల్వంచ ఇంజనీరింగ్ అసోసియేషన్ హాల్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. జూనియర్స్, మెన్, విమెన్ విభాగాల్లో వివిధ వెయిట్ క్యాటగిరీలలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 250 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచే వ్యాయామాన్ని అలవర్చుకుంటే మంచి ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలిగి, చదువుల్లో కూడా విద్యార్థులు చురుకుగా రాణిస్తారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన విద్యార్థులు, యువ క్రీడాకారులు వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నారని, వారికి జిల్లా యంత్రాంగం నుంచి మంచి ప్రోత్సాహం లభిస్తోందని తెలిపారు. క్రీడాకారులకు మరింత మెరుగైన అవకాశాలు కల్పించేందుకు కృషి జరుగుతోందన్నారు. కొత్తగూడెంలో 20 ఎకరాల్లో స్పోర్ట్స్ విలేజ్, కేటీపీఎస్ సమీపంలో 60 ఎకరాల్లో క్రీడా వసతుల ఏర్పాటు కోసం స్థానిక ఎమ్మెల్యే శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని, ఇందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు డాక్టర్ యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మల్లేష్, జిల్లా సెక్రటరీ రామ్ రెడ్డి, ట్రెజరర్ భవాని శంకర్, కొత్తగూడెం అధ్యక్షులు ఎర్ర కామేష్, జిల్లా ఒలింపిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వై. వెంకటేశ్వర్లు, సీనియర్ క్రీడాకారులు షంషుద్దీన్, పోటీల నిర్వాహకులు అమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురంలో పట్టుబడ్డ గంజాయి...?

**అశ్వాపురం, విశాల భారతి :** అశ్వాపురం మండల కేంద్రంలో ఆదివారం పోలీసులకు గంజాయి పట్టుబడినట్లు తెలుస్తోంది. ఓ కారులో గంజాయితో సహా కుటుంబ సమేతంగా ప్రయాణిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు చాకచక్యంగా వాహన తనిఖీలు నిర్వహించి గంజాయితో వెళుతున్న వాహనాన్ని పట్టుకొని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పట్టుకున్న గంజాయి ఎంత..? ఏ ప్రాంతం నుంచి ఎక్కడకు తరలిస్తున్నారు

## ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభల జయప్రదానికి నిధి సేకరణ



**చౌటుప్పల్,విశాల భారతి:** సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్టలో జరగనున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగొని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. నేడు చౌటుప్పల్ లో ఏఐవైఎఫ్ రాష్ట్ర మూడో మహాసభల విజయవంతం కోరుతూ ఉద్యమ నిధి, విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 8వ తేదీన యాదగిరిగుట్ట పట్టణంలో భారీ ఎత్తున యువజన కవాతు నిర్వహిస్తున్నట్లు, 9, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి వచ్చిన ప్రతినిధులతో మహాసభలు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభలకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని పాలకులు అవలంబించే విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత ప్రధాన పాత్ర పోషిస్తుందని, దేశంలో ప్రజాస్వామ్య, లౌకిక విలువల పరిరక్షణ కోసం ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. యువత చెడు వ్యసనాలకు, చెడు మార్గాలకు దూరంగా ఉంటూ సమాజానికి తమ వంతు సేవ చేయాలని, దోపిడీ, అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని సూచించారు. సమగ్ర యువజన విధానం అమలు కోసం, విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధనకై ఏఐవైఎఫ్ నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని, యాదగిరిగుట్టలో జరిగే రాష్ట్ర మూడో మహాసభలు భవిష్యత్తు యువజన ఉద్యమాలకు దిక్సూచిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, బద్దుల సుధాకర్, టంగుటూరు రాములు, నీళ్ల బిక్షపతి, సూర్పి నర్సింహ, ఏఐవైఎఫ్ నాయకులు సింగపంగ రమేష్, గడ్డం యాదగిరి, లాలు, మండల అధ్యక్షులు గుండెబోయిన భాస్కర్, దాసరి కృష్ణ, ఉబ్బు దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న మహాధర్నాను విజయవంతం చేయాలి



**జనగామ జిల్లా అధ్యక్షుడు శివగారి కిరణ్‌కుమార్**

**జనగామ విశాలభారతి :** పెన్షన్ విద్రోహ దినమైన సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరాపార్క్‌లో పీఆర్‌టీయూ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాను ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని 2003 డీఎస్సీ పాత పెన్షన్ పోరాట సమితి జనగామ జిల్లా అధ్యక్షుడు శివగారి కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్సీ ప్రకటన, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు, సీపీఎస్ రద్దు తదితర ప్రధాన డిమాండ్లతో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 01012004కంటే ముందు నోటిఫికేషన్ జారీ చేసిన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులను సీపీఎస్ నుంచి ఓపీఎస్‌కు మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు.2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని హైకోర్టు ఇచ్చిన తీర్పులపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన ఎస్‌ఎల్‌పీలను వెంటనే ఉపసంహరించుకుని, హైకోర్టు తీర్పును గౌరవించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం సవరించిన మెమో 57/4, 57/5 ప్రకారం 01012004కు ముందు నోటిఫికేషన్ ఆధారంగా నియమితులైన వారికి పాత పెన్షన్ విధానం అమలు చేస్తున్నారని తెలిపారు. ఇదే విధంగా పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో కూడా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేస్తున్నప్పటికీ, తెలంగాణలో మాత్రం ఈ విషయంలో జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతున్న ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి పిలుపు మేరకు, పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సూచనలతో జనగామ జిల్లా.

## బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి



**దేవరుప్పుల విశాలభారతి :** తెలంగాణ పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ వేడుకలు దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం, చౌడూరు గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. కామారెడ్డిగూడెం గ్రామంలో నిర్వహించిన ముత్యాలమ్మ బోనాలు, చౌడూరు గ్రామంలో జరిగిన పోచమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎర్రబెల్లి దయాకర్ రావు బోనమెత్తి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజల జీవితాల్లో సంతోషం వెల్లివిరియాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేష్, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, సర్పంచ్ చింత రవి, సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్, మండల నాయకులు, ఆయా గ్రామాల అధ్యక్షులు, నాయకులు, వార్డు సభ్యులు, యువజన నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోటి మందితో 'భారత్ కో జానో' రాతపరీక్ష

**తెలంగాణలో లక్ష మంది విద్యార్థుల భాగస్వామ్యం**

**సికింద్రాబాద్, విశాలభారతి :** దేశ చరిత్ర, సంస్కృతి, విశిష్టతలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఆగస్టు 31న (నేడు) దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మక 'భారత్ కో జానో' జనరల్ నాలెడ్జ్ రాతపరీక్ష నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా సుమారు కోటి మంది, తెలంగాణలోని 21 శాఖల పరిధిలో దాదాపు లక్ష మంది విద్యార్థులతో ఈ పరీక్షను ఒకే రోజు, ఒకే సమయంలో నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేసినట్లు భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నరేంద్ర కృష్ణ పసుపులేటి, ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ తెలిపారు. ఈ పరీక్షను జూనియర్ (6, 7, 8 తరగతులు), సీనియర్ (9, 10, ఇంటర్) విభాగాలుగా విభజించి నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో చిన్నతనం నుంచే దేశభక్తి, జాతీయ చైతన్యం, భారతీయ సంస్కృతి పట్ల గర్వభావాన్ని పెంపొందించి బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం రైతు వేదికలు

- జిల్లా అధికారుల స్పందించాలి.
- సిపిఐ(ఎం) మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్

**మరిపెడ విశాల భారతి:** వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం రైతు వేదికలు, రైతు వేదిక శిథిల వ్యవస్థలోకి చేరి, నిరుపయోగానికి గురవుతుండగా అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్య వదిలేయడం బాధాకరమని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ అన్నారు. ఆదివారం అబ్బాయిపాలెం గ్రామ శివారు పత్తికుంటతండా నిర్మించిన రైతు వేదికను వారు సందర్శించారు. ఈ తండ పక్కన ఉన్న రైతు వేదికను పరిశీలించారు. అక్కడ రైతులు తెలిపిన ఆధారంగా అబ్బాయిపాలెం, అమృ నాయక్ తండ, ధారావత్ తండా, గాలి వారి గూడెం గ్రామపంచాయతీలతో పాటు, మరిపెడ మున్సిపాలిటీకి చెందిన సుమారు 5000 మంది రైతులకు ఉపయోగపడే మరిపెడ క్లస్టర్ రైతు వేదిక అబ్బాయి పాలెం లో నిర్మాణం చేపట్టారు. దీనిని గత బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సుమారు 23 లక్షలు ఖర్చు చేసి నాసిరకంగా నిర్మించి చేతులు దులుపుకున్నారు. అవినీతి అక్రమాలకు అధికారుల నిర్లక్ష్యానికి రైతు వేదికలుగా నిలిచాయని మధు ఆరోపించారు. గత రెండు సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు సందర్భంగా చెరువు అలుగు వరద తాకిడికి రైతు వేదిక బయట ప్రాంతంలో పాక్షికంగా దంసమైందన్నారు. గతంలో రెండు మూడు దఫాలుగా మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకుపోయిన కనీసం వారు పట్టించుకోలేదని మధు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు కళ్ళు తెరిచి దీని మైనరు రిపేరు చేసి రైతులకు ఉపయోగపడే విధంగా చూడాలని ఆయన అధికారులను కోరారు. లేనియెడల సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే విధంగా రైతులను సమీకరించి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) మండల నాయకులు బాణాల రాజన్న, గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య, నాయకులు ఎర్ర వెంకన్న, సైదులు, స్థానిక రైతులు ఉన్నారు.

## ఘనంగా మీలాద్ ఉన్ నబి జన్మదిన వేడుకలు

- పట్టణ పురవీధుల్లో ఘనంగా మీలాద్ ఉన్ నబి జన్మదిన వేడుకలు
- పట్టణ పురవీధుల్లో ఊరేగిన ముస్లిం సోదరులు




**విశాలభారతి-అశ్వాపురం :**

అశ్వాపురం మండల కేంద్రంలోని జామ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ఈద్ మిలాద్‌ఉన్‌నబీ సందర్భంగా ఆదివారం పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జామా మసీదు నుండి గౌతమి నగర్ కాలనీ గేట్ ఈదుగా టిడిపి సెంటర్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో పలు ముస్లిం కుటుంబాల వారు పాల్గొని నారే తక్ బీర్ అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచ మానవులకి శాంతి సందేశాన్ని ఇచ్చారని, ఇస్లాం అనేది శాంతి అని అ నాడు మొహమ్మద్ ప్రవక్త చెప్పారని ఇస్లాం మతం కాదని శాంతి సందేశం అని వారు అన్నారు. ప్రతి పౌరుడు శాంతి ద్వారా మతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవించాలని మహమ్మద్ ప్రవక్త సూత్రాలను ప్రతి పౌరుడు పాటించాలని ప్రవక్త సన్మార్గంలో నడవాలని ప్రపంచ మానవులకి మహమ్మద్ ప్రవక్త ఆదర్శమని అన్నారు. యువత వారి అడుగుజాడల్లో ప్రయాణించాలని వారు కోరారు. ఈ రోజుల్లో మానవనియత విలువలు కనుమరుగు అయిాంది అని. మానవ విలువలను కాపాడి ప్రపంచ శాంతికి తోడ్పాటు అందించే విధంగా అందరూ జీవించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జమా మసీదు కమిటీ సభ్యులు, ఎస్కే ఖదీర్, మునీర్, అమర్, కాజా, ఖలీల్, అన్వర్, రఫీ ఖాన్, బాజీ, జలీల్, యాకోబ్ పాషా, మసీద్ మౌలానా ముస్లిం మైనార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణఅశ్వాపురం : అశ్వాపురం మండల కేంద్రంలోని జామ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ఈద్ మిలాద్‌ఉన్‌నబీ సందర్భంగా ఆదివారం పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జామా మసీదు నుండి గౌతమి నగర్ కాలనీ గేట్ ఈదుగా టిడిపి సెంటర్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో పలు ముస్లిం కుటుంబాల వారు పాల్గొని నారే తక్ బీర్ అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచ మానవులకి శాంతి సందేశాన్ని ఇచ్చారని, ఇస్లాం అనేది శాంతి అని అ నాడు మొహమ్మద్ ప్రవక్త చెప్పారని ఇస్లాం మతం కాదని శాంతి సందేశం అని వారు అన్నారు. ప్రతి పౌరుడు శాంతి ద్వారా మతాలకు అతీతంగా కలిసి మెలిసి జీవించాలని మహమ్మద్ ప్రవక్త సూత్రాలను ప్రతి పౌరుడు పాటించాలని ప్రవక్త సన్మార్గంలో నడవాలని ప్రపంచ మానవులకి మహమ్మద్ ప్రవక్త ఆదర్శమని అన్నారు. యువత వారి అడుగుజాడల్లో ప్రయాణించాలని వారు కోరారు. ఈ రోజుల్లో మానవనియత విలువలు కనుమరుగు అయిాంది అని. మానవ విలువలను కాపాడి ప్రపంచ శాంతికి తోడ్పాటు అందించే విధంగా అందరూ జీవించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జమా మసీదు కమిటీ సభ్యులు, ఎస్కే ఖదీర్, మునీర్, అమర్, కాజా, ఖలీల్, అన్వర్, రఫీ ఖాన్, బాజీ, జలీల్, యాకోబ్ పాషా, మసీద్ మౌలానా ముస్లిం మైనార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాదావత్ వంశస్థుల ఆత్మీయ నివాళి

**దశదిన కార్యక్రమానికి తరలివచ్చిన బంధువులు కన్నీటి వీడ్కోలుతో స్మరణ**

**మరిపెడ విశాల భారతి:** మరిపెడ మండలంలోని గిరిపురం గ్రామపంచాయతీ పరిధి ఎక్స్‌రోడ్‌కు చెందిన బాదావత్ రెడ్డి దశదిన కార్యక్రమం సందర్భంగా బాదావత్ వంశస్థులు, బంధువులు, కుటుంబ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాదావత్ రెడ్డి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. కుటుంబానికి ఆయన అందించిన ప్రేమ, ఆప్యాయతలను స్మరించుకున్నారు.ఒక కుటుంబ సభ్యుడి మరణం.. ఆ కుటుంబానికే కాదు, బంధుత్వ బంధాలను కలిపే ప్రతి హృదయానికీ తీరని లోటే. దశదిన కార్యక్రమంలో ఒకే వేదికపై బాదావత్ వంశస్థులు, మహిళలు, చిన్నారులు, బంధువులు కలిసి నిలబడి తమ ఆత్మీయుడికి నివాళులర్పించిన దృశ్యం కుటుంబ అనుబంధానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఉప్ల ,హుస్సేన్,వెంకన్న,వీరన్న, బిక్న, వెంకన్న,లాక్ పతి బావ్ సింగ్,నాని ,శ్రీకాంత్,జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



## బోనాల వేడుకల్లో పాల్గొని బోనమెత్తిన ఎమ్మెల్యే యశస్విని



**దేవరుప్పుల, విశాల భారతి:** బోనాల పండుగను పురస్కరించుకొని దేవరుప్పుల మండల కేంద్రంలోని ముత్యాలమ్మ దేవాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె బోనమెత్తి ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దావెర అనిల్ కుమార్, జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండు కృష్ణ, మండల ఎస్సీ, ఎస్టీ అధ్యక్షుడు జనుమాల నాగరాజు, భూక్యా సజ్జన్, యువజన నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఉప్పల ప్రకాష్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రెడ్డి రాజుల రమేష్, జక్కుల గంగరాజు, ఆయా గ్రామాల అధ్యక్షులు, వార్డు సభ్యులు, యువజన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బేతోలులో ఘనంగా రాజేష్ ఫోటోగ్రాఫ్ ఆన్‌లైన్ సెంటర్ ప్రారంభం



**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి ):** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బేతోలు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాజేష్ ఫోటోగ్రాఫ్ ఆన్‌లైన్ సెంటర్‌ను ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలకు ఫోటోగ్రఫీతో పాటు వివిధ రకాల ఆన్‌లైన్ సేవలను స్థానికంగానే అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షేక్ యూసఫ్, షేక్ ఖాదర్ బాబా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమైన ఫోటోగ్రఫీ, ఆన్‌లైన్ సేవలు ఒకేచోట అందుబాటులోకి రావడం అభినందనీయమని అన్నారు. చిన్న చిన్న అవసరాల కోసం ప్రజలు పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గుతాయని, స్థానికంగానే మెరుగైన సేవలు పొందే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలకు ఆధునిక సాంకేతిక సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన రాజేష్ ఫోటోగ్రాఫ్ ఆన్‌లైన్ సెంటర్ విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు. ప్రజలు ఈ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గద్దపాటి సంతోష్, ఏడబోయిన భుజంగం, అనపర్తి మదన్, సిరికొండ కృష్ణ, షేక్ జావిద్, షేక్ జిలాని, కర్ణాకర్, ఆదిముల్లా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సింగరాజుపల్లిలో బోనాల పండుగ




**దేవరుప్పుల, విశాల భారతి;** దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పోచమ్మ, మారెమ్మ, బీరప్ప దేవతలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## 40 తులాల బంగారం 35000 నగదు చోరీ



**నిజామాబాద్, విశాలభారతి:** నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలంలో కొత్తపల్లి గ్రామంలో భారీ చోరీ జరిగింది. ఈ సంఘటన ఆదివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. గ్రామ రేషన్ డీలర్ అయిన వేములపల్లి శ్రీనువాస్ గత నాలుగు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్లాడు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న 40 తులాల బంగారం 35000 నగదు చోరీ జరిగినట్లు బాధితుడు తెలిపారు. అయితే బంగారం దొంగతనం చేసిన వ్యక్తులు నగదును, పట్టుచీరలను, వెండి ఆభరణాలు వదిలి వెళ్లడం విశేషం. ఆదివారం ఉదయం ఇంటి వద్ద గల వ్యక్తి రోమన్ ఇంట్లో నీ చెట్లకు నీటిని పట్టడానికి వచ్చిన సమయంలో ఇళ్ళు, తాళాలు తెరిచి ఉండడాన్ని గమనించి తమ సమీప బంధువులకు సమాచారం ఇవ్వడంతో వారు పరిశీలించగా చోరీ జరిగినట్లు అతనికి సమాచారం అందించడంతో హైదరాబాద్ నుంచి హుటాహుటిన బయలుదేరినట్లు తెలిసింది. ఈ మేరకు బాధితులు మాక్లూర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా షాక్ కు గురయ్యారు. అగంతకులు చోరీ తర్వాత ఆనవాళ్లు దొరకకుండా ఉండేందుకు గాను పోలీసు డాగ్ కనిపెట్టకుండా ఉండేందుకు గాను మొత్తం ఇల్లంతా కారంపొడిని చల్లినట్లు గుర్తించారు. దాదాపు 75 లక్షల విలువైన బంగారం చోరీ కావడంతో పోలీసులు కేసు దర్యాప్తును సవాల్ గా తీసుకున్నారు. మాక్లూర్ మండలంలో ఇటీవల కాలంలో అనేక చోరీలు జరిగాయి. తాళం వేసిన ఇల్లనే కాకుండా గుడి,బడి తేడా లేకుండా చోరీలు జరిగాయి. ఇంత జరిగిన పోలీస్ వ్యవస్థలో ఎటువంటి మార్పు లేదు. రాత్రి సమయంలో ఆహార కాసే ఖాకీ వ్యవస్థనే కనుమరుగా అయిపోయింది. పోలీస్ నిబంధనల ప్రకారం రాత్రి సమయంలో పెట్రోలింగ్ పెట్రోలింగ్ చేయడమే మర్చిపోయి తమ పాలన సాగిస్తున్నారని మండల వ్యాప్తంగా విమర్శలు వెళ్ళు వెతుకుతున్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి**

**విశాలభారతి గూడూరు:** ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిక ప్రీతం అమ్మ వసంత రాణి అకాల మరణం పట్ల చింతిస్తూ వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి వారితోపాటు హెచ్ శివ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకులు ఉదరి రాములు కన్నుమూత

**మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించినఉబ్బు వెంకటయ్య**



**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉదరి రాములు స్వర్గస్తులయ్యారు. ఈ విషాద వార్త తెలుసుకున్న చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ.. రాములు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని, పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. వారి మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు కొండూరు వెంకటయ్య, డీసీసీ సెక్రెటరీ బత్తుల లింగస్వామి గౌడ్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు బాలగోని వెంకటేష్, రావుల స్వామి, కేతరాజు రాజు, సామకూర యాదయ్య, ఇప్ప వెంకటేష్, బొజ్జ బుచ్చయ్య, ఉదరి రామచంద్రం, ఊదరి నరసింహ, ఉదరి మల్లేష్, ఊదరి నవీన్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# నాగార్జున 100వ సినిమాలో క్రేజీ బ్యూటీ..

టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 100వ చిత్రం 'కింగ్ 100'పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమాలో ప్రముఖ నటి ఐశ్వర్య రాజేష్ కూడా భాగమవుతున్నట్లు అధికారికంగా కన్ఫర్మ్ కావడం అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. నాగార్జున 100వ సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ హైప్ నెలకొంది. దర్శకుడు ఆర్.ఏ. కార్తీక్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్ ఇటీవల విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. మాస్, యాక్షన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతుందనే సంకేతాలను ఈ గ్లింప్స్ ఇచ్చింది. దీంతో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై అక్కినేని అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.ఇక 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువైన ఐశ్వర్య రాజేష్ 'కింగ్ 100'లో నటిస్తున్నారనే వార్త గత కొంతకాలంగా ప్రచారంలో ఉంది. అయితే చిత్రబృందం నుంచి ఇప్పటివరకు దీనిపై అధికారిక ప్రకటన రాలేదు. తాజాగా ఐశ్వర్య రాజేష్ స్వయంగా 'కింగ్ 100' గ్లింప్స్‌ను తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేయడంతో ఆమె ఈ సినిమాలో భాగమన్న విషయం స్పష్టమైంది. దీంతో నాగార్జునతో ఐశ్వర్య రాజేష్ తొలిసారి స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటం ప్రత్యేక ఆకర్షణగా మారింది. అయితే ఈ సినిమాలో ఆమె పాత్ర ఏమిటి? నాగార్జునతో ఆమెకు ఎలాంటి సంబంధం ఉంటుంది? హీరోయిన్‌గా కనిపిస్తారా లేక కథలో కీలకమైన మరో పాత్ర పోషిస్తారా? అన్న విషయాలపై మాత్రం మేకర్స్ ఇప్పటివరకు ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. ఆమె పాత్రను పూర్తిగా సీక్రెట్‌గా ఉంచుతున్నట్లు తెలుస్తోంది.ఈ సినిమాలో ఇప్పటికే టబు కీలక పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. నాగార్జున–టబు కాంబినేషన్ గతంలో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. చాలా ఏళ్ల తర్వాత ఈ ఇద్దరూ మళ్లీ ఒకే సినిమాలో కనిపించనుండటంతో అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. సుస్మితా భట్ కూడా ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. 'కింగ్ 100'కు సంగీతం అందిస్తున్నది రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.